


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

ఓటును రిమోట్ కంట్రోల్ ద్వారా తొలగించాలని యత్నం జరుగుతోంది, ఈసీ కార్యాలయంలో దస్త్రాలకు బప్మాక్ మాయం చేసింది. తిరుపతికి చెందిన అన్ని దస్త్రాలకు బప్మాక్ మాయం చేసింది. దస్త్రాల చోరీ ఘటనపై సీబీఐ విచారణ జరపాలి. నిందితులను శిక్షించే వరకు వదిలిపెట్టం. తమిళనాడు నుంచి రూ.50 కోట్లు తరలిస్తుంటే దోపిడీ జరిగింది. వాస్తవాలు బయటకు వస్తాయని దోపిడీ ఘటనను నిర్వీర్యం చేశారు. స్మగ్లర్లకు ఓటు వేయవద్దని ప్రజలను కోరుతున్నా. - నారా చంద్రబాబునాయుడు


ఓటర్ల తుది జాబితాలోనూ పలు అవకతవకలు: షరీఫ్ 6

టీడీపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్ 6

జగన్ చివరి బడ్జెట్ అర్ధసత్యాలు.. అసత్యాలు.. అబద్ధాలు 10


## జగన్‌రెడ్డి పద్దు 2024-25 సందేశం

# నేనింతే... మీ గతి ఇంతే!

- రూ.2,86,389 కోట్ల బడ్జెట్ ప్రతిపాదన
- దశాబ్దాల సంక్షేమం జగన్‌తో మొదలైందట
- పోలవరం, మౌలిక వసతుల ఏర్పాటు పట్ల కొనసాగుతున్న నిర్లక్ష్యం
- అసంతులిత, అసంబద్ధ ఆర్థిక వాదనలు
- అబద్ధాల పుట్టగా ఆర్థిక మంత్రి ప్రసంగం

2




## బడ్జెట్ల పట్ల జగన్‌రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

6

## సంక్షేమానికి భారీగా నిధులు తగ్గించిన జగన్‌రెడ్డి ప్రభుత్వం

6

## మీరంతా మా బిడ్డలు.. ఆదుకోవడం నా కర్తవ్యం

- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ భరోసా
- గుంటూరు, నరసరావుపేట పార్లమెంటు పరిధిలో 8 కుటుంబాలకు పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందజేత



5

## చంద్రబాబు నిజాయితీపరుడని జగన్‌రెడ్డే రుజువుచేశాడు

- 53రోజులు చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బంధించారు
- స్కిల్ కేసులో ఒక్క ఆధారం కూడా కోర్టుకు జగన్ సర్కార్ చూపలేకపోయింది
- పార్టీ కోసం, నాయకుడి కోసం ప్రాణాలొదిలిన కార్యకర్తలను ఆదుకుంటాం

పార్టీ బిడ్డలకు అండగా నిలబడటం మా బాధ్యత - భువనేశ్వరి స్పష్టీకరణ

- వివరాలు 4లో..

25 కౌంట్‌డౌన్ కామెంట్రీ



ఏపీసీసీ ప్రెసిడెంట్‌ని, నాకు సెక్యూరిటీ ఇవ్వకపోవడమంటే.. చెడు కోరుతున్నారనేగా అర్థం. ఉన్న భద్రతను తీసేస్తున్నారు. నాపై ఏదో కుట్ర జరుగుతోంది: షర్మిల

అన్నగారి చెలగాటం
చెల్లికేమొ ప్రాణగండం..
ఆడపిల్ల భద్రతకు
వైసీపీ మహాదూరం!!

ఏలికైన.. పాలికైన
ఒకే తీరు వారి కథ!
మోతుబరుల రూటులోన
ఎదురొస్తే.. ఏరివేత!!

వెనకేదో కుట్రంటూ
షర్మిలమ్మ వణకుతోంది..
నియంతన్న జగనుమీద
అనుమానం చూపుతోంది!!

ఎప్పుడు ఏం జరుగునో
ఎవరికేమి ఎరుక..
ఎంతకైన దిగజార్చును
గద్దెనెక్కు కోరిక!!

-మహాదేవ

## రైతు సమస్యలపై చర్చించే ధైర్యం జగన్‌రెడ్డికి లేదు

ధ్వజమెత్తిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

7

## ఆత్మస్తుతి, పరనిందలే

- బడ్జెట్‌పై భూమిరెడ్డి

8

## అభూత కల్పనలే

- బడ్జెట్‌పై కంచర్ల శ్రీకాంత్

8

## అవాస్తవాలు, అంకెల గారడీల మేళవింపు

- చిరంజీవిరావు

9

చైతన్యరథం

## జగన్‌రెడ్డి పద్దు 2024-25 సందేశం

# నేనింతే... మీ గతి ఇంతే!

- రూ.2,86,389 కోట్ల బడ్జెట్ ప్రతిపాదన
- దశాబ్దాల సంక్షేమం జగన్‌తో మొదలైందట
- పోలవరం, మౌలిక వసతుల ఏర్పాటు పట్ల కొనసాగుతున్న నిర్లక్ష్యం
- అసంతులిత, అసంబద్ధ ఆర్థిక వాదనలు
- అబద్ధాల పుట్టగా ఆర్థిక మంత్రి ప్రసంగం

గత ఐదేళ్లుగా కొనసాగుతున్న జగన్‌రెడ్డి అసమర్థ, అరాచక, విధ్వంసక పాలనతో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు, అన్ని ప్రధాన రంగాలు కుదేలైనప్పటికీ తన ఆలోచనలు ఏ మాత్రం మారవని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. బుధవారం నాడు 2024-25 ఆర్థిక సంవత్సరానికి శాసనసభలో ఓట్ ఆన్‌అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెడుతూ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి చేసిన 44 పేజీల సుదీర్ఘ ప్రసంగంలో జగన్‌రెడ్డి ఆలోచనా విధానాన్ని ఆయన ఆవిష్కరించారు. ఇందులో భాగంగా.. జగన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి వస్తే ప్రజల భవిష్యత్తు ఏమాత్రం మారదని.. ఈ ఐదేళ్ల అనుభవమే కొనసాగుతుందని ఆర్థిక మంత్రి బల్లగుద్ది చెప్పారు.

రానున్న ఆర్థిక సంవత్సరానికి రూ.2,86,389.27 కోట్ల అంచనాలతో బడ్జెట్ ను ప్రతిపాదించారు. ఇది 2023-24 సవరించిన బడ్జెట్ కంటే రూ.11,113 కోట్లు అధికం. రెండు నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరుగనున్నందున గత ఐదేళ్లుగా జగన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరించిన విధానాలు,వాటి మూలసూత్రాలు, ప్రభుత్వం సాధించిన విజయాలను వివరించే ప్రయత్నం ఆర్థిక మంత్రి చేశారు.

పలువురు ప్రముఖుల సూక్తులను ఉదహరిస్తూ వారి ఆలోచనలకు అనుగుణంగా వైసీపీ ప్రభుత్వం అడుగులు వేసినట్లు చెప్పే ప్రయత్నం చేశారు బుగ్గన. ఈ ప్రయత్నంలో.. జగన్‌రెడ్డి ప్రభుత్వ విధానాలలోని అసంతులితను, అసంబద్ధతను, పరస్పర వైరుధ్యాలను ఆర్థిక మంత్రి బయటపెట్టుకున్నారు. తమ సుదర్ఘ ప్రసంగంలో బుగ్గన పలు అసత్యాలను వండి వార్చారు.


### జగన్ రెడ్డిది కొత్త పంథా అట-నవరత్నాలు అపూర్వమట!

రాష్ట్ర విభజన సమస్యలు, గత చంద్రబాబు ప్రభుత్వ అపరిష్కృత సమస్యల వారసత్వ నేపథ్యంలో రాష్ట్రాభివృద్ధికి పాత, మూస పద్ధతికి విరుద్ధంగా ఒక సమగ్రమైన నూతన పంథాను అనుసరించాలని జగన్‌రెడ్డి నిర్ణయించుకున్నారని.. తమ సుదీర్ఘ పాదయాత్ర అనుభవంతో ఈ నూతన విధానానికి రూపకల్పన చేసి గత ఐదేళ్లుగా ఆ దిశలో నడిచి రాష్ట్రాన్ని కొత్త తీరాలకు చేర్చినట్లు ఆర్థిక మంత్రి డాంబికాలు పలికారు. ఇంతకు.. ఆ నూతన విధానాలు ఏమంటే.. నవరత్నాలు, వైసీపీ మేనిఫెస్టోలోని ఇతర పథకాలు మాత్రమేనవి ఆర్థిక మంత్రి సెలవిచ్చారు. ఈ ప్రయత్నం చేసి ఆర్థిక మంత్రి అపహాస్యం అవటమే కాకుండా జగన్‌రెడ్డి ప్రభుత్వాన్ని కూడా పరిహాసానికి గురిచేశారు.

సామాజిక పింఛన్లు, మహిళలు, రైతులు, విద్యార్థులకు ఆర్థిక సాయం, పేదలకు ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టటం విప్లవాత్మకమైన కొత్త పంథా ఎలా అవుతుందో అర్థంకాక బడ్జెట్ ప్రసంగాన్ని విన్న ప్రజలు, నిపుణులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఇటువంటి పథకాలన్నీ దశాబ్దాలుగా కొనసాగుతున్న వాస్తవాన్ని గుర్తించిన ప్రజలు బుగ్గన భాష్యంతో విస్మయం చెందారు.

"ఈ ఐదేళ్లలో మా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఆధారిత పాలన వలన మన రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, శ్రేయో రాజ్యస్థాపన జరిగింది.. మన రాష్ట్ర ప్రజల ఉజ్వల భవిష్యత్తును స్వయంగా ఎవరికి వారే లిఖించుకునే విధంగా ప్రభుత్వ విధానాలు నడిపిస్తున్నాయి... మన భవిష్యత్తు మన ప్రస్తుత చర్యల మీద ఆధారపడి ఉంటుంది" అని ఆర్థిక మంత్రి బుగ్గన సందేశాన్నిచ్చారు.

జగన్‌రెడ్డి ప్రభుత్వ పలు అనాలోచిత నిర్ణాకాలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారిన నేపథ్యంలో.. నేటికీ, ప్రజల రేపటికి జగన్‌రెడ్డి విధానాలు ఏమాత్రం వ్యత్యాసం కలిగించవని.. మరలా జగన్‌రెడ్డి అధికారంలోకి వస్తే ప్రస్తుత అంధకారమే కొనసాగుతుందని ఆర్థిక మంత్రి బుగ్గన స్పష్టం చేశారు.




### బడ్జెట్ ప్రసంగం - అబద్ధాల పుట్ట

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగమంతా అబద్ధాల కూర్పుగా కొనసాగింది. ఇందుకు కొన్ని ఉదాహరణలు:

1. వాగ్దానాల అమలులో, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చటంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం సఫలీకృతమైందన్న ఆర్థిక మంత్రి:

మద్యపాన నిషేధం, పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం, ఓపీఎస్ రద్దు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, రాజధానిగా అమరావతి వంటి పలుహామీల సంగతేమిటి? నిరుద్యోగ సమస్యతో యువతను నిర్వీర్యం చేయడం ప్రజల ఆకాంక్షలకు అనుగుణమా?

2. పాలనా వికేంద్రీకరణ, గడప గడపకు ప్రభుత్వం ద్వారా సుపరిపాలన:

గ్రామ సచివాలయాలు, వలంటీర్ల పేరుతో పంచాయతీ రాజ్ వ్యవస్థలో కీలకమైన మొదటి అంచెను నిర్వీర్యం చేయటంసరైన వికేంద్రీకరణా? వైసీపీ శాసన సభ్యులు చేపట్టిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి గడపవద్ద ఎదురైన నిరసనలు సుపరిపాలనకు సంకేతాలా? ఈ నిరసనల నేపథ్యంలో పలువురు ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమంలో పాల్గొనకుండా ఎందుకు మొరాయించారు?

3. స్థానిక సంస్థల ఆర్థిక బలోపేతం కోసం చర్యలు చేపట్టాం:

14, 15 కేంద్ర ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు పంచాయతీలకు నేరుగా అందిన రూ.8,000కోట్లను దిగమింగిన జగన్‌రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యంచేసిన సంగతి బుగ్గన విస్మరిస్తేఎలా?

4. మానవ వనరుల అభివృద్ధిలో భాగంగా విద్యా రంగంలో పలు సంస్కరణలు తేవటం జరిగింది:

కమీషన్ల కక్కుర్తితో స్కూల్ భవనాలకు పార్టీ రంగులు వేయటం, పలు చోట్ల పెచ్చులూడిపడటం, విలీనం పేరుతో వేలాది స్కూళ్ళ మూసివేత, ఐదేళ్లలో ఒక్క టీచర్‌ను కూడా నియమించకపోవటం, ఇంగ్లీష్ మీడియం అని, సీబీఎస్ఇ సిలబస్ అని, చివరగా ఐబీ సిలబస్ అని, 3వ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ అని గందరగోళం సృష్టించటం సంస్కరణలా? ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన అమలులో అవకతవకలు సంస్కరణలా?

5. ప్రజారోగ్య రక్షణకు పటిష్టమైన చర్యలు:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల దురవస్థ, కొండ ప్రాంతాల్లో రోగులను డోలీల్లో మోసుకుపోవటం, భారీగా పేరుకుపోయిన ఆరోగ్యశ్రీ బకాయిలు, ప్రభుత్వ జనరల్ ఆస్పత్రుల్లో రోగుల దురవస్థ, కొండ ప్రాంతాల్లో నిరంతరం ప్రబలుతున్న జ్వరాలు, రోగాలు.. జగన్ హయాంలో ఆరోగ్య రంగం అనారోగ్యాన్ని ఎత్తిచూపటంలేదా?

6. మహిళా సాధికారత సాధించాం :

మహిళలపై నిరంతరం జరుగుతున్న దాడులు, అడ్రస్ లేని దిశ, అమ్మ ఒడి కింద ఇచ్చే సాయంలో ప్రతి తల్లి నుంచి రూ.2,000 కోత విధించటం, డ్వాక్రా మహిళల పట్ల నిర్లక్ష్యం సాధికారతకు చిహ్నాలా?

7. రైతు సంక్షేమం కోసం కృషి చేశాము:

రూ.3,000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ప్రవేశ పెట్టామని ఆర్థిక మంత్రి బుగ్గన అసెంబ్లీ సాక్షిగా అబద్ధమాడారు. ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తుల సేకరణలో జగన్‌రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలు రైతన్నను తీవ్రనష్టానికి గురిచేశాయి.పంటల బీమా ప్రీమియం ప్రభుత్వం సకాలంలో చెల్లించక పోవటం, పాడి రైతులకు కల్పిస్తామన్న అదనపు ఆదాయాన్ని అందేలా చేయకపోవటం, ఆక్వారంగాన్ని దెబ్బతీసిన జగన్ సర్కార్ రైతు పక్షమా?

8. సంక్షేమ ఆంధ్ర లక్ష్యంగా బలమైన సామాజిక భద్రతా వలయాన్ని రూపొందించాం:

పలు సాకులతో పలు సంక్షేమ పథకాల కింద లబ్ధిదారుల కుదింపు, నెలవారీ పింఛన్‌ను రూ.3,000కు పెంచటంలో 4సంవత్సరాల జాప్యం,ఐదేళ్లలో పేదలకు 25లక్షల పక్కా ఇళ్లు నిర్మిస్తామని ఇప్పటి వరకు కేవలం 7 లక్షలు మాత్రమే పూర్తి చేయటం, ప్రభుత్వ సాంఘిక, సంక్షేమ హాస్టళ్ల దుస్థితి, జన జీవన ప్రవంతికి దూరంగా, నివాస యోగ్యం కాని పల్లపు ప్రాంతాల్లో జగన్ కాలనీల నిర్మాణం, దళిత కాలనీలకు వెలుపల ఉన్న దళితులకు ఉచిత విద్యుత్

కత్తిరింపు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సబ్ ప్లాన్ నిధుల దారి మళ్లింపు, 56 బీసీ కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి ఏ ఒక్కదానికి రూపాయి నిధులు ఇవ్వకపోవటం, పెళ్లి కానుకలు, పండుగ కానుకల రద్దు, అంబేద్కర్ విదేశీ విద్యను 3 సంవత్సరాలపాటు రద్దు చేయటం ఇత్యాది చర్యలు దళితులు, పేదల పట్ల జగన్ కు చిత్తశుద్ధి లేదని రుజువు చేస్తున్నాయి.

9. మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధికి పునాది అంటూనే గత ఐదేళ్లలో ఈ దిశలో సాధించిన ప్రగతికి సంబంధించి ఆర్థిక మంత్రి బుగ్గన ఎటువంటి వివరాలు ఇవ్వలేదు.పోర్టులు కడుతున్నాము, ఫిషింగ్ హార్బర్లు కడుతున్నాము, వైద్య కళాశాలలు కడుతున్నాము అంటూ పాత పాటనే వల్లెవేశారు.

10. రహదారుల అభివృద్ధి కోసం దాదాపు రూ.5,000 కోట్లు ఖర్చు చేశామని క్లుప్తంగా చెప్పారేగానీ కొత్తగా ఎన్ని రాష్ట్ర రహదారులు, జిల్లా రహదారులు నిర్మించారో, నిబంధనల ప్రకారం ఏ మేరకు రహదారుల మరమ్మత్తులు చేపట్టారో చెప్పే ప్రయత్నం చేయలేదు.

11. నవ్యాంధ్రకు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు గత ఐదేళ్లుగా ఎటువంటి ప్రగతి లేకుండా కునారిల్లుతున్నా.. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని మాత్రమే ఆర్థిక మంత్రి క్లుప్తంగా వ్యాఖ్యానించారు. ఐదేళ్ల నిర్వాకం తర్వాత కనీసం ఎప్పటికి పూర్తవుతుందో కూడా చెప్పలేదు.

12. రాష్ట్రంలో పారిశ్రామికరంగం కుదేలైనా.. విశాఖ పట్నం- చెన్నై, చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ల త్వరిత నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మాత్రమే గోడ మీద పిల్లిలా ఆర్థిక మంత్రి దాటవేశారు.

13. సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమల ద్వారా 2017లో కేవలం 17వేల మందికే ఉపాధి లభించగా అది 2023 నాటికి 28 లక్షలకు చేరుకుందని వినేవారు నమ్మలేని విధంగా ఆర్థిక మంత్రి చెప్పారు. అదేరీతిలో 2020లో ఈ కేటగిరికి చెందిన 65,174 పరిశ్రమలు రిజిస్టర్ కాగా, అది అమాంతం 2023 నాటికి 7లక్షల 20వేలకు చేరినట్లు మంత్రిగారు నమ్మబలికే ప్రయత్నం చేశారు.

14. విభజన సమస్యల పరిష్కారం కోసం పొరుగు రాష్ట్రం తెలంగాణతోటి, విభజన హామీల సాధన కోసం కేంద్ర ప్రభుత్వంతోటి జగన్ ప్రభుత్వం అవిశ్రాంత పోరాటం చేసినట్లు చెబుతూ ప్రజల చెవుల్లో కేజీబీ పూలు పెట్టే ప్రయత్నం చేశారు ఆర్థిక మంత్రి బుగ్గన.

15. కేవలం సంక్షేమ ఆధారిత పాలన వల్లనే రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన, శ్రేయో రాజ్య స్థాపన జరిగిందని ఆర్థిక మంత్రి బుగ్గన నమ్మబలికారు. సంక్షేమం, ఆర్థికాభివృద్ధి చర్యలు, విధానాల సమన్వయంతోటే సంపద సృష్టిద్వారా సమగ్రాభివృద్ధి సాధ్యమన్న ఆర్థిక సూత్రానికి విరుద్ధంగా 'జగనామిక్స్'కొత్త ఆర్థిక విధానమని, ఇందులో ఎట్టి మార్పు ఉండదని, కనుక జగన్ పాలన కొనసాగితే ప్రజల భవిష్యత్తులో ఎట్టి మార్పురాదని ఆర్థిక మంత్రి బుగ్గన స్పష్టం చేశారని ఆర్థికవేత్తలు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

త్వరలో రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నందున.. 2024-25 ఆర్థికసంవత్సరానికి ప్రతిపాదించిన బడ్జెట్ ప్రకారం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో చేయాల్సిన ఖర్చుల అవసరాల మేరకు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ అనుమతి తీసుకుంటుంది. ఎన్నికల తరువాత ఏర్పడే ప్రభుత్వం పూర్తిస్థాయి అనుమతిని కోరుతుంది.

చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

# అప్పుల తిప్పలు!

రాష్ట్ర ప్రభుత్వ అప్పు రూ.7 లక్షల కోట్లు. కాని సంఖ్య పెంచి విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నది అసెంబ్లీలో జగన్‌రెడ్డి మాట. పైగా ఎన్నికల మేనిఫెస్టోలో ప్రతీ హామీ నెరవేర్చామన్న బరితెగింపు. దాదాపు రూ.2 లక్షల 55 వేల కోట్లు పేదలకు నేరుగా అందించామని అంటూ.. విశ్వసనీయతను ప్రస్తావించారు. మునుపటి ప్రభుత్వం చేసిన అప్పులను దాచిపెట్టి, తామేదో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో దించేసినట్టు విపక్షాలు యాగీ చేస్తునాయన్నది జగన్ ఆరోపణ. చేతకాని పాలనను కప్పిపుచ్చడానికే అసెంబ్లీ వేదికగా జగన్ బద్ధాల దబ్బా కొడుతున్నాడు.

చంద్రబాబు హయాంలో ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు కేంద్రం నుంచి వచ్చిన నిధులు తమ హయాంలో రాలేదన్నది జగన్ అన్న మాట. అలాగే -కేంద్రం నుంచి వచ్చే ఆదాయం తగ్గిందని చెప్పడమూ విడ్డూరమే. 2018-19లో కేంద్రం నుంచి రూ.19 వేల కోట్లు వస్తే, 2022-23లో 43 వేల కోట్లు వచ్చిందన్నది నిజంకాదా? తప్పుడు ప్రచారాలతో ప్రజలను నమ్మించాలనుకోవడం అవివేకం. ఆర్థిక సంఘం సిఫారసు మేరకు రాష్ట్రాలకు కేంద్రం నిధులివ్వాల్సిందే. చంద్రబాబు హయాంలో ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా రాష్ట్రానికి రావాల్సిన నిధుల గురించి గట్టిగా అడిగి సాధించుకునే వారు. రావాల్సిన నిధులు రాబట్టలేకపోవడం జగన్ చేతకాని తనం.? అప్పును కప్పిపుచ్చడానికి కుంటిసాకులు చెప్పక్కర్లేదు.


'విభజన నాటికి రాష్ట్రానికి రూ.1.53 లక్షల కోట్లు అప్పువుంటే, చంద్రబాబు దిగిపోయే సమయానికి 4.12 లక్షల కోట్లకు చేరింది. చంద్రబాబు హయాంలో అప్పులు 21.87 శాతం పెరుగుదల వుంటే మా ప్రభుత్వ హయాంలో అప్పుల పెరుగుదల కేవలం 12 శాతమే'నంటూ కాకిలెక్కలు వినిపించారు జగన్. మీరు చెప్పినట్లే అప్పుల పెరుగుదల 12 శాతమైతే.. వాస్తవ అప్పులపై ప్రతి పక్షాలు శ్వేత పత్రం విడుదల వెయ్యమని డిమాండ్ చేస్తుంటే ఎందుకు బెదురు. చంద్రబాబు హయాంలో కొత్తగా చేసిన అప్పు రూ.2.59 లక్షల కోట్లు. రాష్ట్ర విభజన నాటికి వచ్చిన వాటాతో కలిపితే అది 4.12 లక్షల కోట్లు. కాగా జగన్ ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలో ఒక్క ఆర్బీఐనుంచే రూ.60 వేలకోట్లకు పైగా అప్పు తెచ్చారు. జగన్ ప్రభుత్వం చేసిన మొత్తం అప్పులు రూ.12 లక్షల కోట్లకు చేరాయని అంచనా.

ఏ రాష్ట్రమైనా అవసరం మేరకు అప్పు చేయొచ్చు, చేస్తుంది కూడా. కానీ నికర స్థూల ఉత్పత్తిలో అప్పు 35శాతం మించకూడదన్న ఆర్థిక నిబంధన వుంది. దాన్ని జగన్‌రెడ్డి పట్టించుకోకుండా అప్పులు తేవడం కారణంగా శాతం 42దాటిందని కాగ్ హెచ్చరిక. బడ్జెట్ వెలుపల తెచ్చిన అప్పులు కూడా కలిపితే 65శాతం దాటి పోవచ్చు. అధికారిక అప్పులను చూపిస్తూ, బడ్జెట్ వెలుపల అప్పులను దాచిపెడుతూ రాష్ట్ర ప్రభుత్వం గందరగోళం సృష్టిస్తోంది. కాగ్‌ను సైతం తప్పుదారి పట్టిస్తుంది. ప్రభుత్వం చెబుతున్న అప్పుల అంకెలన్నీ నిజమైతే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సమావేశానికి ఎందుకు సిద్ధపడటం లేదు? శ్వేతపత్రం విడుదలకు ఎందుకు సిద్ధపడదు?

జగన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక అప్పుల కోసం ప్రభుత్వ గ్యారంటీల పరిమితి రెట్టింపు చేశారు. ఏటా ఆర్థిక సంవత్సరంలో సాధించిన పూర్తి రెవెన్యూ రాబడిలో 90 శాతం మేరకే గ్యారంటీల మొత్తం ఉండాలనే నిబంధన తోసిరాజని, 180 శాతానికి పెంచారు. అప్పులు తేవడంకోసమే కొత్త, కొత్త కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు. ఆర్బీఐనుంచి తెచ్చే వేలకోట్లు అప్పులు కాకుండా, కార్పొరేషన్లు, బ్యాంకుల నుంచి తెస్తున్న అప్పులూ సరిపోవడం లేదు. విచ్చలవిడి అప్పులు, పారదర్శకత లేని పాలనతో రాష్ట్ర భవిష్యత్‌ను బలిపీఠంపైకి నెట్టారు.

కొత్తగా ఒక్క సాగునీటి ప్రాజెక్టు లేదు. అదనంగా ఒక్క ఎకరం సాగు విస్తీర్ణం పెంచలేదు. కొత్తగా రోడ్డు వెయ్యలేదు. ఒక హాస్పటల్ లేదూ, పాఠశాల, కళాశాల నిర్మించలేదు. రాజధానిని చంపేశారు. ప్రతినెలా ఉద్యోగులకు మూడోవారం వచ్చినా జీతాలిచ్చే పరిస్థితి లేదు. కాంట్రాక్టర్లకు, ఇతర చెల్లింపులకు ఇవ్వాల్సిన పెండింగ్ బిల్లులు లక్షన్నర కోట్ల వరకు ఉన్నట్లు సమాచారం. రానున్న ఎన్నికల్లో ఎట్లాగూ తాను అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదు కాబట్టి వచ్చే ప్రభుత్వం వడ్డీలకు, అసలు చెల్లింపులకు తప్ప మరే ఇతర పనులు చేపట్టకుండా పైసా మిగలకుండా అప్పులు చేసి వెళ్లిపోవాలని జగన్ నిర్ణయించుకున్నట్లు ఉంది. తాను అప్పులు తక్కువ చేశానని బుకాయిస్తున్న జగన్‌రెడ్డి, ప్రభుత్వ అప్పులపై శ్వేతపత్రం విడుదల చేసి వాస్తవాలు ప్రజలు ముందుంచాలి. అంతేతప్ప అప్పులపై అబద్ధాలు, కాకి లెక్కలు, కట్టుకథలు చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించవద్దు. ప్రభుత్వం ఐదేళ్లుగా తెచ్చిన అప్పులను, కార్పొరేషన్, గ్యారెంటీలద్వారా తెచ్చిన అప్పులను, బ్యాలెన్స్ షీట్లను పబ్లిక్ డొమైన్‌లో పెట్టాలి. అదీ విశ్వసనీయత!

## మాటకు మాట



**రీసర్వే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాలతో రాష్ట్రం భూభద్ర ఆంధ్రాగా మారింది.**

ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి



కామన్ మ్యాన్:

- అబ్బా ఛ. ఆర్థికమంత్రిగారు..'బుగ్గన' వేలేసుకునేంత గొప్ప మాట సెప్పేరు.-'రీసర్వే, ల్యాండ్ టైటిలింగ్ చట్టాలతో రాష్ట్రం భూభద్రాంధ్ర అవతారమెత్తిందా'?. అసలు తెలీకడుగుతున్నాను.., కామన్‌మేన్ చెవిలో కరివేపాకు కట్టేమైనా కనిపిస్తుందా? మీకు. ఐదేళ్లు బడ్జెట్ పెట్టిన అనుభవమిదేనా? చెవిలో మనమాట - ల్యాండ్ టైటిలింగ్ చట్టం పెట్టుకున్నది ఫ్యాను ముఠాకోసంగానీ, ఆంధ్రజనం కోసం కాదుగా. పొలాలు స్థలాలు,చెరువులు గరువులు, బంజర్లు పర్రలు..ఇలా కనిపించిన భూమిని బకాసురుల్లా మింగేశారు. ఈ చట్టంతో వాటికిరక్షణ కల్పించానికే కద! ఇదంతా 'జగనోద్ధరణ' కోసమని చెప్పకుండా.. 'జనోద్ధరణ'.. 'భూభద్రాంధ్ర'లాంటి నోరు తిరగని గ్రాంథికాలెందుకు మంత్రిగారూ. కామన్‌మేన్‌గా నాదో సలహా. వీలైతే.. ఇప్పటికిప్పుడే.. అక్కడికక్కడే.. ఆ పదాన్ని 'భూ-దందాంధ్రా' అని నామకరణం చేయండి. టాప్ టు బోటమ్ -వైసీపీ బ్యాచ్‌కి పర్ఫెక్ట్‌గా సరిపోద్ది. ఏమంటారు?

# రైతుకు రిక్తహస్తం

ఐదు బడ్జెట్లు ప్రవేశపెట్టిన అనుభవంతో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి 2024-25 ఆర్థిక సంవత్సరానికి మంగళవారం శాసన సభలో ప్రవేశపెట్టిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్టు -రైతాంగంపట్ల ప్రభుత్వ దృక్పధాన్ని తేటతెల్లం చేసింది. మరోపక్క ప్రభుత్వం మీద రైతుకున్న నమ్మకాన్ని పటాపంచలు చేసింది. వ్యవసాయ ప్రాధాన్యతా రాష్ట్రమే అయినా -జగన్ గద్దెనెక్కిన దగ్గర్నుంచీ రైతుకు పెద్దపీట వేసిన పాపాన పోలేదు. ఈసారైనా మేలు ఒనగూరుతుందన్న దింపుడు కళ్లెం ఆశలతోవున్న రైతాంగం నడ్డి విరిచేశారు. వ్యవసాయక ప్రాధాన్యాలేవీ బడ్జెట్‌లో చూపకపోవడం ఒక నిర్లక్ష్యమైతే.. పథకాల పద్దుల్ని అబద్ధాల లెక్కలతో చూపించటం.. గత ప్రభుత్వం అందించిన లబ్ధికే గండి కొట్టడంలాటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటే -మట్టిని నమ్ముకున్న రైతుని నిండా ముంచేశారన్నట్టే ఉంది. వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద 53.53 లక్షల రైతులకు సాయం చేశామని, ఈ పథకం కింద రూ.33,300 కోట్లు వెచ్చించినట్టు బడ్జెట్ లెక్కలు చూపించడం గొప్పగానే ఉంది. కానీ, వాస్తవంగా చంద్రబాబు హయాంలో రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ ద్వారా ఒకొక్క రైతు రూ.1,15,000 లబ్దిపొందితే.. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా అందచేసిన లబ్ధి కేవలం రూ.37,500. నిజానికి వైసీపీ పాలనలో రైతు భరోసా పేరిట రైతాంగం దగాకు గురవుతోంది. ఉచిత పంటల బీమాకు చంద్రబాబు పాలన ప్రారంభంలో (2014) లక్ష ఉన్న రైతుల సంఖ్య -2019కి 10 లక్షల రైతులకు పెంచారు.

**నిజానికి వైసీపీ పాలనలో రైతు భరోసా పేరిట రైతాంగం దగాకు గురవుతోంది. ఉచిత పంటల బీమాకు చంద్రబాబు పాలన ప్రారంభంలో (2014) లక్ష ఉన్న రైతుల సంఖ్య -2019కి 10 లక్షల రైతులకు పెంచారు. ఐదేళ్ల జగన్ పాలనలో 50 వేలమంది రైతులకు మాత్రమే పథకాన్ని విస్తరించగలిగారు.**

ఐదేళ్ల జగన్ పాలనలో 50 వేలమంది రైతులకు మాత్రమే పథకాన్ని విస్తరించగలిగారు. రాష్ట్రవ్యాప్తంగా 10,778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామని, రైతులకే నేరుగా సేవలు అందిస్తున్న ప్రభుత్వం తమదేనంటూ వైసీపీ గొప్పలు చెప్పుకున్నా -రైతు భరోసా కేంద్రాలు ఆకారపుష్టి, నైవేద్య నష్టి అన్నట్టే దర్శనమిస్తున్నాయి. వ్యవసాయ రంగం విద్యుత్ కోసం రూ.37374 కోట్ల సబ్సిడీ ఇచ్చామని, వ్యవసాయానికి 9 గంటల పాటు నిరంతర విద్యుత్ అందిస్తున్నట్టు పద్దులు చూపించారు. వాస్తవ క్షేత్రంలో విద్యుత్ కోతలతో రైతుల అల్లాడుతున్న దృశ్యాలే ఎక్కువ కనిపిస్తున్నాయి. మోటార్లకు బిగిస్తున్న మీటర్లు, రైతులకు ఉరితాళ్లే అవుతున్నాయి. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించలేకపోవడంతో -సుమారుగా 20 వేల కోట్లు నష్టపోయారు. ప్రకృతి విపత్తుల్లో రైతులు 60 వేల కోట్లు నష్టపోతే.. జగన్ ప్రభుత్వం -ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చింది రూ.2 వేల కోట్లే. ఇక పాలవెల్లువ పథకం కింద రూ.2697కోట్లు, కౌలు రైతులు, అటవీ భూముల సాగుదారులకు రూ.13500 సాయం, వైఎస్సార్ చేయూత కింద రూ.14,129 కోట్లు, ఉచితపంటల బీమా కింద రూ.3411కోట్లు,రూ.3వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు, ఇన్పుట్ సబ్సిడీ కింద రూ.1277 కోట్లు అందించామని చెప్పుకోవడం లెక్కల్లో చూపించే మాయే తప్ప.. వాస్తవంగా రైతుకు ఈమేరకు లబ్ధి చేకూరిందా? అన్నది సమాధానం దొరకని ప్రశ్న. యంత్ర సేవల పథకం కింద రైతులకు యంత్రాలిస్తున్న ఆర్థిక మంత్రి చేసిన బడ్జెట్ ప్రకటనలో -క్షేత్రస్థాయి వాస్తవాలు వేరుగా కనిపిస్తున్నాయి. చంద్రన్న రైతురథం పథకం కింద 27వేల ట్రాక్టర్లు పంపిణీ జరిగితే - వైఎస్సార్ యంత్రసేవా పథకం కింద జగన్ ప్రభుత్వం పంపిణీ చేసిన ట్రాక్టర్లు కేవలం ఆరు వేలు. ఉద్యాన రంగంలో వివిధ పథకాల ద్వారా రూ.4363 కోట్లు ఇచ్చాం, 2356 మంది ఉద్యానవన సహాయకులు నియమించా మంటూ మంత్రి నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పడం-రైతును దారుణంగా దగా చేయడమే. వైఎస్సార్ వ్యవసాయ పరీక్షా కేంద్రాల ఏర్పాటు, 10,216 వ్యవసాయ గోదాముల నిర్మాణాలూ లెక్క తప్పులే. పాడిరైతులకు లీటర్‌కు రూ.4లు బోనస్ ఇస్తానన్న హామీపై మాట తప్పారు. అమూల్‌కు రూ.6వేలకోట్ల డెయిరీ ఆస్తులను దారాదత్తం చేయడం దుర్మార్గం. ఆక్వా రంగానికి జగన్ హయాంలో ఒరగబెట్టిందేమీ లేదు. జీవో నెం.217 ద్వారా లక్షల మంది మత్స్య కారుల ఉపాధిని దెబ్బకొట్టింది సర్కారు. ఫిషింగ్ హార్బర్ల నిర్మాణంపేరుతో తన కాంట్రాక్టర్లకు దోచి పెట్టడమే కానీ మత్స్యకారులకు ఒరిగింది ఏమీ లేదు. ఆక్వారంగాన్ని కుదేలుచేశారు. యూనిట్ విద్యుత్ రేటును రూ.1.50 నుంచి రూ.3.50కు పెంచారు.

**సున్నా వడ్డీ పంట రుణాల కింద 1835 కోట్లు ఇచ్చినట్టు సర్కారు లెక్కలు చెబుతున్నా -సున్నా వడ్డీ పంట రుణాలకు 5 లక్షల నుండి 3 లక్షలకు కోత విధించిన విషయం జగమెరిగిన సత్యమే.**

## కుక్క కాటు... చెప్పు దెబ్బ

**నీలివార్త** "సాగునీటి రంగంలో టీడీపీ ప్రభుత్వం కన్నా మేమే బాగా అభివృద్ధి చేశాం"

- ఆర్థిక మంత్రి బుగ్గన

**నిప్పులాంటి నిజం**



- టీడీపీ ఐదేళ్లలో రూ.68,293.94 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 62 ప్రాజెక్టులను చేపట్టి.. 23 ప్రాజెక్టులను పూర్తి చేసి, 32.02 లక్షల ఎకరాలకు ఆయకట్టు స్థిరీకరణ, 7 లక్షల ఎకరాలకు నూతన ఆయకట్టు అందించింది.
- అంతే కాకుండా 3,348 కాస్వేడ్లు అభివృద్ధి చేసి 4,735 చెరువులకు అనుసంధానం చేసింది. 93,308 చెక్ డ్యాములు, 27,866 ఊట చెరువులు, 8.4 లక్షల పంట కుంటలు, 3 మీటర్ల నుంచి 8 మీటర్ల మేర భూగర్భజలాలు ఉండేలా చర్యలు తీసుకోవడం వలన నీరు సమృద్ధిగా పారించింది.
- జగన్ రెడ్డి 5 ఏళ్లల్లో ప్రాజెక్టులకు రూ.35,471 కోట్లు ఖర్చు చేశారు. అందులోను జీతాలు, బకాయిలకు రూ.10వేల కోట్లు తీసేస్తే మొత్తం రూ.22 వేల కోట్లు కూడా పూర్తిగా ఖర్చు పెట్టలేదు.
- జగన్‌రెడ్డి ఏడాదికి రూ.7,094 కోట్లు మాత్రమే వ్యయం చేశారు. కాని చంద్రబాబు నాయుడు గారు ఏడాదికి రూ.13,600 కోట్లు ఖర్చు చేశారు.
- బడ్జెట్‌తో పోల్చుకుంటే నాడు 5 ఏళ్ల మొత్తం బడ్జెట్లో జలవనరులకు చేసిన వ్యయం 9.64%. అదే జగన్‌రెడ్డి కేవలం 2.62% మాత్రమే.
- పైగా జగన్‌రెడ్డి రివర్స్ టెండరింగ్ పేరుతో కాలయాపన చేసి కాంట్రాక్టర్లను మార్చి కమీషన్లు దండుకుంటున్నారు.

2014-19 TDP

| S.No. | Year | Allotmnet | Expenditure |
|---|---|---|---|
| 1 | 2014-15 | 3,017.5 | 9223.75 |
| 2 | 2015-16 | 4,500.79 | 9545.87 |
| 3 | 2016-17 | 7,205.82 | 10561.68 |
| 4 | 2017-18 | 11,870 | 12100.28 |
| 5 | 2018-19 | 16,978 | 14,462.13 |
| | | 43,572 | 55,893.71 |
| | Neeru – Pragathi | | 12,400.23 |
| | Total | | 68,293.94 |

2019-24 YCP

| S.No. | Year | Allotmnet | Expenditure |
|---|---|---|---|
| 1 | 2019-20 | 13,139.13 | 4,930.91 |
| 2 | 2020-21 | 11,358 | 4,715.41 |
| 3 | 2021-22 | 12,691 | 8,610.73 |
| 4 | 2022-23 | 11,482 | 6,262.97 |
| 5 | 2023-24 | 11,908 | 10,951.48 |
| | Total | 60,578 | 35,471 |
| | 2024-25 | 12,038.73 | ---- |

చైతన్యరథం

# చంద్రబాబు నిజాయితీపరుడని జగన్‌రెడ్డే రుజువుచేశాడు



- 53రోజులు చంద్రబాబును అక్రమంగా జైల్లో నిర్బంధించారు
- స్కిల్ కేసులో ఒక్క ఆధారం కూడా కోర్టుకు జగన్ సర్కార్ చూపలేకపోయింది
- పార్టీ కోసం, నాయకుడి కోసం ప్రాణాలొదిలిన కార్యకర్తలను ఆదుకుంటాం
- పార్టీ బిడ్డలకు అండగా నిలబడటం తన బాధ్యత అని భువనేశ్వరి స్పష్టీకరణ

చిలకలూరిపేట: టీడీపీ అధినేత చంద్రబాబు నిజాయితీపరుడని స్వయంగా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డే రుజువు చేశాడని నారా భువనేశ్వరి అన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అక్రమ అరెస్ట్‌తో మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోయిన పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించేందుకు చేపట్టిన నిజం గెలవాలి పర్యటనలో భాగంగా పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం యడ్లపాడు గ్రామానికి బుధవారం భువనేశ్వరి వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు, మహిళలను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ చంద్రబాబునాయుడుని వైసీపీ ప్రభుత్వం ఆధారాల్లేని ఓకేసులో కుట్రపూరితంగా ఇరికించి 53రోజులు అక్రమంగా జైల్లో నిర్బంధించిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చంద్రబాబుపై పెట్టిన కేసు అక్రమమనే వాస్తవం ప్రపంచమంతా తెలిసిన విషయమేనన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చంద్రబాబు పెద్దపెద్ద కంపెనీలను తీసుకొచ్చారు. యువతకు ఉద్యోగాలు ఇవ్వడం, వారికి అవసరమైన శిక్షణ ఇవ్వడాన్ని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తప్పుబట్టింది. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లలో అవినీతి జరిగిందని, ప్రజాధనాన్ని చంద్రబాబు లూటీ చేశారని ఎలాంటి ఆధారాల్లేకుండా కేవలం ఆరోపణలతోనే చంద్రబాబుపై అక్రమ కేసు పెట్టి జైల్లో పెట్టారు. చంద్రబాబుపై పెట్టిన కేసుల్లో జగన్ సర్కార్ ఒక్క ఆధారాన్ని కూడా కోర్టుకు ఇవ్వలేకపోయింది...అంటే చంద్రబాబు నిజాయితీపరులని జగన్మోహన్‌రెడ్డే ఒప్పుకున్నాడు. చంద్రబాబు అరెస్టును తట్టుకోలేక, మనస్తాపానికి గురై పార్టీ బిడ్డలు మృతిచెందారు. వారి కుటుంబాలను పరామర్శించడం, వారిని ఓదార్చడం నా కర్తవ్యం. నా కర్తవ్యాన్ని మర్చిపోకుండా నేడు పార్టీ బిడ్డల కుటుంబాలను కలిసి, పరామర్శిస్తున్నాను. నాకు సంఘీభావం తెలిపేందుకు ఎండను సైతం లెక్కచేయకుండా పెద్దఎత్తున కదలివస్తున్న కార్యకర్తలు, మహిళలకు నాధన్యవాదాలు. తమ కుటుంబంపై రాష్ట్ర ప్రజలు, మహిళలు చూపిస్తున్న ప్రేమాభిమానాలకు భువనేశ్వరి కృతజ్ఞతలు తెలిపారు.





## భువనమ్మకు మహిళలు, కార్యకర్తల సంఘీభావం

నరసరావుపేట నియోజకవర్గంలో నిజం గెలవాలి పర్యటనకు వెళ్లిన టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి భువనమ్మను చూసేందుకు మహిళలు, పార్టీ కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పోటెత్తి, సంఘీభావం తెలిపారు. గుంటూరు పార్లమెంటు నియోజకవర్గం ప్రత్తిపాడు నియోజకవర్గం బుడంపాడు, అనంతవరప్పాడు, వింజనంపాడు గ్రామాల్లో భువనమ్మకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా నరసరావుపేట పార్లమెంటు, చిలకలూరిపేట నియోజకవర్గం ఎడ్లపాడు గ్రామంలో కార్యకర్తలు, మహిళలు, అభిమానులు వందలాదిమంది భువనమ్మకు సంఘీభావంగా కొదిలొచ్చారు. నరసరావుపేట నియోజకవర్గంలో భువనమ్మ పర్యటించిన ములకలూరు, పాలపాడు, అన్నవరం గ్రామాల్లో కార్యకర్తలు, గ్రామస్తులు రోడ్లకిరువైపులా నిలబడి తమ సంఘీభావాన్ని తెలిపారు. తనకు మద్దతు తెలిపేందుకు వచ్చిన కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, గ్రామస్తులకు భువనమ్మ కృతజ్ఞతలు తెలియజేస్తూ పర్యటన ముగించారు.















# మీరంతా మా బిడ్డలు.. ఆదుకోవడం నా కర్తవ్యం

- పార్టీ కార్యకర్తల కుటుంబాలకు భువనమ్మ భరోసా
- గుంటూరు, నరసరావుపేట పార్లమెంటు పరిధిలో 8 కుటుంబాలకు పరామర్శ
- ఒక్కో కుటుంబానికి రూ.3లక్షల చెక్కు అందజేత

నరసరావుపేట: తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు మా బిడ్డల్లాంటి వాళ్లు...వాళ్లు కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడం నా కర్తవ్యం అని టీడీపీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. గుంటూరు, నరసరావుపేట పార్లమెంటు నియోజకవర్గాల్లో నిజం గెలవాలి పర్యటనలో భాగంగా ప్రత్తిపాడు, చిలకలూరిపేట, నరసరావుపేట నియోజకవర్గాల్లో భువనేశ్వరి బుధవారం పర్యటించారు. మొదటగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్, బుడంపాడులో పార్టీ కార్యకర్త మైలా శివయ్యనాయుడు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక శివయ్యనాయుడు(60), గత ఏడాది సెప్టెంబర్ 9న గుండెపోటుతో మృతిచెందారు. శివయ్యనాయుడు భార్య కోటేశ్వరమ్మ, కుమారులు కోటేశ్వరరావు, అమరలింగేశ్వరరావు, కుమార్తె సుజాతలను భువనమ్మ ఓదార్చి, వారి యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. వారికి రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం వట్టిచెరుకూరు మండలం అనంతవరప్పాడు గ్రామంలో పార్టీ కార్యకర్త జేష్టాటి కోటేశ్వరరావు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. కోటేశ్వరరావు(56), గత ఏడాది అక్టోబర్ 10న గుండెపోటుతో మృతిచెందారు. కోటేశ్వరరావు భార్య నాగమణి, కుమారుడు గోపి, కుమార్తెలు రమ, బాలామణిలను భువనమ్మ ఓదార్చి, వారి యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. కోటేశ్వరరావు కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కు అందించి ఆర్థికసాయం చేశారు. అనంతరం వట్టిచెరుకూరు మండలం, వింజనంపాడు గ్రామంలో పార్టీకార్యకర్త నార్నె విజయలక్ష్మి కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. విజయలక్ష్మి(45), గత ఏడాది అక్టోబర్ 1న గుండెపోటుతో మృతిచెందారు. విజయలక్ష్మి భర్త శ్రీనివాసరావు, కుమార్తె హేమశ్రీ, అత్త సీతారావమ్మలను భువనమ్మ ఓదార్చి, వారి యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు. విజయలక్ష్మి కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలో పర్యటన పూర్తయిన అనంతరం చిలకలూరిపేట నియోజకవర్గానికి భువనమ్మ వెళ్లారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో మండలకేంద్రం ఎడ్లపాడు గ్రామంలో పార్టీ కార్యకర్త మొగిలి సత్యనారాయణ కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. సత్యనారాయణ(65), గత ఏడాది సెప్టెంబర్ 19న గుండెపోటుతో మృతిచెందారు. సత్యనారాయణ భార్య నాగేంద్రమ్మ, కుమారులు పోదురాజు, మస్తాన్, సుభాష్ లను భువనమ్మ ఓదార్చి, ధైర్యం చెప్పారు. వారి యోగక్షేమాలడిగి తెలుసుకుని రూ.3లక్షల ఆర్థికసాయం అందించారు. అనంతరం నరసరావుపేట నియోజకవర్గానికి భువనమ్మ చేరుకున్నారు. నియోజకవర్గంలోని ములకలూరు గ్రామంలో పార్టీ కార్యకర్త షేక్ సైదా కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. సైదా(62), గత ఏడాది సెప్టెంబర్ 14న గుండెపోటుతో మృతిచెందారు. సైదా భార్య అబీజా, కుమారులు జానీబాషా, రహమాన్, కుమార్తె ఖాజాబీలను భువనమ్మ ఓదార్చారు. సైదా కుటుంబ యోగక్షేమాలడిగి తెలుసుకుని రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం పాలపాడు గ్రామంలో పార్టీకార్యకర్త కొనకొండ అంజనేయులు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. అంజనేయులు(35), గత ఏడాది సెప్టెంబర్ 12న గుండెపోటుతో మృతిచెందారు. అంజనేయులు భార్య మంగమ్మ, తల్లి శివమ్మ, కుమార్తెలు మహాలక్ష్మి, పుష్ప, కుమారుడు గోపిలను భువనమ్మ ఓదార్చారు. అంజనేయులు కుటుంబ సభ్యుల యోగక్షేమాలడిగి తెలుసుకుని వారికి రూ.3లక్షల చెక్కు ఇచ్చి ఆర్థికసాయం అందించారు. అనంతరం అన్నవరం గ్రామంలో పార్టీ కార్యకర్త గుత్తా ఉదయ్ శేఖర్ కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. ఉదయ్ శేఖర్(29), గత ఏడాది సెప్టెంబర్ 26న గుండెపోటుతో మృతిచెందారు. ఉదయ్ శేఖర్ తల్లి పూర్ణ, తండ్రి సూరయ్య, 14 నెలల కుమారుడు భార్గవ్ లను భువనమ్మ ఓదార్చారు. ఉదయ్ శేఖర్ కుటుంబానికి రూ.3లక్షలు చెక్కు ఇచ్చి ఆర్థికసాయం చేశారు. అదే గ్రామంలో మరో కార్యకర్త దారా చినభిక్షాలు కుటుంబాన్ని భువనమ్మ పరామర్శించారు. చినభిక్షాలు(80), గత ఏడాది అక్టోబర్ 15న గుండెపోటుతో మృతిచెందారు. చినభిక్షాలు భార్య రామకోటమ్మ, కుమారులు శ్రీనివాసరావు, పేరయ్య, కుమార్తె మల్లేశ్వరిలను భువనమ్మ ఓదార్చారు. చిన భిక్షాలు కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారికి రూ.3లక్షలు ఆర్థికసాయం అందించారు. పర్యటన ముగించుకుని ఉండవల్లిలోని నివాసానికి చేరుకున్నారు.







## నేటి పర్యటన షెడ్యూల్

*8వ తేదీ ఉదయం 10:00* - ఉండవల్లి నివాసం నుండి తాడికొండ పర్యటనకు భువనమ్మ ప్రారంభమవుతారు.

*మధ్యాహ్నం 12:00* - ఫిరంగిపురం మండలం, రేగులగడ్డ గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

*1:15* - తాడికొండ మండలం, బండారుపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

*1:50* - తాడికొండ గ్రామంలో భోజన విరామం.

*3:00*- తుళ్లూరు మండలం, తుళ్లూరు గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

*సాయంత్రం 4:05* - తుళ్లూరు మండలం, వెంకటపాలెం గ్రామంలో పార్టీ కార్యకర్త కుటుంబానికి పరామర్శ.

*4:25* - తుళ్లూరు మండలం, వెంకటపాలెం గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం.

*5:15* - ఉండవల్లిలోని నివాసానికి చేరుకుంటారు.











# ఓటర్ల తుది జాబితాలోనూ పలు అవకతవకలు

- ఓట్ల అక్రమాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
- ఎన్నికల సంఘానికి శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ఫిర్యాదు

అమరావతి: ఓట్ల అక్రమాలకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ)కి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ చైర్మన్ ఎంఏ షరీఫ్ ఫిర్యాదు చేశారు. అదే విధంగా ఓటర్ల తుది జాబితాలో ఇంకా చాలా తప్పులున్నాయని, వాటిని సరిచేయాలని కోరారు. ఎలాంటి గుర్తింపు పత్రాలు లేకుండానే ఒక నియోజకవర్గంలో ఓట్లను వేరే నియోజకవర్గాలకు భారీ సంఖ్యలో బదిలీ చేస్తున్నారన్నారు. వీటిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఈఓకి షరీఫ్ బుధవారం విడివిడిగా లేఖలు రాశారు. చిత్తూరు జిల్లా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డి, మంగళగిరి తహసిల్దార్‌గా గతంలో విధులు నిర్వహించిన జీవీ రాంప్రసాద్, భీమడోలు మండల బూత్ లెవల్ ఆఫీసర్లపై సీఈఓకి ఫిర్యాదు చేశారు. చిత్తూరు జిల్లాలో అధికార వైసీపీ ఎమ్మెల్యేల సూచనల మేరకు ఎటువంటి నిబంధనలు పాటించకుండా ఎంపీడీవోలకు సీఈఓ ప్రభాకర్ రెడ్డి పోస్టింగులు ఇచ్చారు. ఆయనపై చర్యలు తీసుకోవాలి. మంగళగిరి మాజీ తహసీల్దార్ జీవీ రాంప్రసాద్ డిప్యుటేషన్‌పై షరీఫ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయనను డిప్యుటేషన్‌పై టూరిజం డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేస్తూ, రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కార్యాలయంలో పనిచేసేలా ఉత్తర్వులు ఇచ్చారు. రాంప్రసాద్ మంగళగిరిలో తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన సమయంలో అధికార వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసిపోయి, వారు చెప్పినట్లుగా పనిచేశారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న అలాంటి అధికారిని సీఈఓ కార్యాలయంలో పనిచేసేలా బదిలీ చేయటం ఆక్షేపణీయం. ఎన్నికల సమయంలో ఆయన వైసీపీ నాయకులతో కుమ్మక్కై పనిచేసే అవకాశం ఉన్నందున ఆయన డిప్యుటేషన్‌పై పునరాలోచించి వేరే చోటుకు బదిలీ చేయాలి. తుది ఓటర్ జాబితాలో ఇంకా చాలా లోపాలు ఉన్నాయి. పశ్చిమగోదావరి జిల్లా భీమడోలు మండలం వడ్లపట్ల గ్రామంలో టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించారు. కొందరి పేరు మీద రెండేసి ఓట్లు ఉన్నాయి. ఏలూరు రూరల్ మండలం కూచింపూడి గ్రామానికి చెందిన ఓటర్లను



వడ్లపట్లలో ఓటర్లుగా నమోదు చేశారు. పల్నాడు జిల్లాలో స్కూల్ పిల్లలను కూడా ఓటర్లుగా నమోదు చేశారు. కొందరికి రెండేసి నియోజకవర్గాల్లో ఓట్లు ఉన్నాయి. కర్నూలు జిల్లాలో అనేక ఓట్లు తారుమారయ్యాయి. పోలింగ్‌బూత్‌లను ఇష్టానుసారం మార్చేశారు. నంద్యాల జిల్లాలో నంద్యాల, పాణ్యం నియోజకవర్గాల్లో డబుల్ ఎంట్రీలు, మృతుల ఓట్లు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లు ఇంకా పెద్ద సంఖ్యలో ఉన్నాయి.

చిత్తూరు జిల్లాలో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లను భారీగా తొలిగించారు. పుంగనూరు నియోజకవర్గంలో ఓటర్ల జాబితాలో ఫోటోలు గుర్తించలేని విధంగా ఉన్నాయి. ఎప్పుడో ఊరు వదిలి వెళ్లినవారి ఓట్లు కూడా ఇంకా జాబితాలో ఉన్నాయి. కుప్పం నియోజకవర్గంలోనూ డబుల్ ఎంట్రీలు చాలా ఉన్నాయి. శాంతిపురం గ్రామంలో అసలు ముస్లింలే లేనప్పటికీ 12వ నెంబర్ పోలింగ్ స్టేషన్‌లో సుల్తానా అనే ముస్లిం పేరుతో ఓటు నమోదు చేశారు. ఎటువంటి గుర్తింపు పత్రాలు జత పరచకుండా విద్యుత్ బిల్లులను పెట్టి ఫాం-8 ద్వారా ఓట్లను వేరే నియోజకవర్గాల్లోకి మార్చుకుంటున్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో విజయవాడ వెస్ట్, ఈస్ట్, పెనమలూరు, మచిలీపట్నం నియోజకవర్గాల్లో పెద్ద సంఖ్యలో ఓటర్లను ఇతర నియోజకవర్గాలకు మారుస్తున్నారు. తక్షణమే ఓటర్ జాబితాలను ప్రక్షాళన చేసి తప్పుల్ని సరిదిద్దాలని ప్రధాన ఎన్నికల అధికారికి షరీఫ్ విజ్ఞప్తి చేశారు.

## సంక్షేమానికి భారీగా నిధులు తగ్గించిన జగన్‌రెడ్డి ప్రభుత్వం

అమరావతి: సంక్షేమానికి భారీగా నిధులు కేటాయించి ఆ మేరకు ఖర్చు పెడుతున్నామని తరచుగా చెప్పుకునే జగన్ రెడ్డి ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ లో ఈ రంగానికి భారీగా నిధుల కోత పెట్టింది. బుధవారంనాడు శాసనసభలో ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంక్షేమ రంగానికి రూ.6,799.67 కోట్ల మేరకు నిధుల కేటాయింపును తగ్గించారు. ప్రస్తుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాల్లో సంక్షేమానికి రూ.51,468.64 కోట్ల కేటాయింపులు ఉండగా, వచ్చే ఆర్థిక సంవత్సరానికి ఈ కేటాయింపును రూ.44,668.97 కోట్లకు తగ్గించారు. త్వరలో ఎన్నికలు జరగనున్న తరుణంలో జగన్ రెడ్డి ప్రభుత్వం సంక్షేమానికి భారీగా నిధులు తగ్గించటం చర్చకు దారితీసింది.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై విచారణ రెండు వారాలకు వాయిదా

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ (ఏపీ భూమి హక్కు చట్టం)ను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. 4 వారాల గడువు ఇచ్చినా ప్రభుత్వం కౌంటరు దాఖలు చేయలేదని పిటిషనర్ తరపు న్యాయవాది వై.బాలాజీ కోర్టుకు తెలిపారు. కౌంటరు దాఖలుకు మరికొంత సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరగా... ధర్మాసనం రెండు వారాల సమయం ఇచ్చింది. ఈలోగా చట్టాన్ని అమలు చేసే అవకాశముందని పిటిషనర్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. ఆ విధంగా అమలుచేస్తే అత్యవసర పిటిషన్ దాఖలు చేసేందుకు పిటిషనర్‌కు అవకాశం ఇస్తామని న్యాయస్థానం తెలిపింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## రైతు సమస్యలపై నిరసన.. ర్యాలీగా అసెంబ్లీకి



అమరావతి: రైతు సమస్యలపై తెలుగుదేశం శాసనసభాపక్షం నిరసన చేపట్టింది. 'కరవు కాటకాల్లో రైతన్న... కరెన్సీ కట్టల లెక్కల్లో జలగన్న' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ... సచివాలయం అగ్నిమాపక కేంద్రం నుంచి అసెంబ్లీ వరకు ర్యాలీ చేపట్టారు. ఐదేళ్లుగా వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. రైతులకు ఊపిరి లాంటి పంటల బీమాను అటకెక్కించారని, పెట్టుబడి రాయితీ ఊసేలేదన్నారు. రైతులకు క్రాప్ హాలీడే ప్రకటించేలా చేసిన ఘనత సీఎం జగన్‌దేనని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బడ్జెట్ల పట్ల జగన్‌రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి

- సరైన అంచనాలు లేకుండానే కేటాయింపులు
- వాస్తవ ఖర్చుతో పోలిస్తే భారీ వ్యత్యాసం

అమరావతి: నిర్ణీత దిశలో ప్రణాళికా బద్ధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు సహకరించే ప్రధాన సాధకం వార్షిక బడ్జెట్. అంత ప్రాధాన్యత కలిగిన బడ్జెట్‌లను రూపొందించి అమలు పరచటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరించాల్సి ఉంటుంది. ఈ విషయం పట్ల గత ఐదేళ్లుగా జగన్ రెడ్డి ప్రభుత్వం ఎంతో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తూ వచ్చింది.

వార్షిక ఆర్థిక ప్రణాళికకు సంబంధించి ఆదాయ, వ్యయాలను వాస్తవిక దృష్టితో బాధ్యతాయుతంగా అంచనాలు వేసి బడ్జెట్‌ను రూపొందిస్తే బడ్జెట్ అంచనాలు, అంతిమ వాస్తవ ఖర్చుల మధ్య వ్యత్యాసం అత్యల్పంగా ఉంటుంది. ఈ వ్యత్యాసం ఎక్కువగా ఉంటే ఆయా ప్రభుత్వాల అలసత్వాన్ని, అసమర్థతను ఎత్తిచూపుతుంది.

2014-19, 2019-24 సంవత్సరాలకు సంబంధించి వివిధ ప్రధాన రంగాలకు జరిపిన వార్షిక కేటాయింపులు, వాస్తవ ఖర్చుల వివరాలను పరిశీలిస్తే బడ్జెట్ల రూపకల్పన, వాటి అమలులో తెలుగుదేశం పార్టీ, వైసీపీల మధ్య వ్యత్యాసం స్పష్టమౌతుంది.

గత చంద్రబాబు ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో 20 ప్రధాన రంగాలకు మొత్తం రూ. 4,83,107.73 కోట్ల కేటాయింపులు జరగగా, అంతిమంగా ఇందులో రూ.4,77,264.97 కోట్ల మేరకు ఖర్చు పెట్టింది. అంటే.. ఆయా రంగాలకు జరిగిన మొత్తం కేటాయింపుల్లో 99 శాతం ఖర్చుతో మంచి ఫలితాలను సాధించారు.

అవే రంగాలకు జగన్‌రెడ్డి పాలనలో మొత్తం రూ. 8,31,784.90 కోట్ల మేరకు కేటాయింపులు ప్రతిపాదించబడగా ఐదేళ్ల పాలన పూర్తికానున్న తరుణంలో వాస్తవ ఖర్చు కేవలం రూ. 6,91,784.90 కోట్లు మాత్రమే. అంటే.. కేటాయింపుల్లో 83 శాతం మాత్రమే ఖర్చు చేసినట్లు వెల్లడౌతోంది. 2022-23 మరియు 2023-24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి వాస్తవ ఖర్చుల వివరాలు వెల్లడైనప్పుడు ఈ వినియోగ శాతం ఇంకా తగ్గే అవకాశాలుంటాయి.

రంగాలవారీగా.. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 8 రంగాల్లో 100 శాతానికి పైగా కేటాయింపులు వినియోగించగా, మరో 7 రంగాల్లో 80 శాతానికి పైగా ఖర్చు జరిగింది.

**100 శాతానికి పైగా కేటాయింపులను వినియోగించుకున్న రంగాలు:**

గ్రామీణాభివృద్ధి, నీటి పారుదల, ఇంధనం, రవాణా, సాగునీటి సరఫరా, పక్కా ఇళ్ల నిర్మాణం, సామాజిక భద్రత..సంక్షేమం, సమాచార ప్రజా సంబంధాల శాఖ.

ప్రస్తుత జగన్ పాలనలో కేవలం 3 రంగాల్లో.. ఇంధనం, సాంకేతిక విద్య, వైద్య రంగాలకు సంబంధించిన కేటాయింపుల్లో మాత్రమే 100 శాతానికి పైగా ఖర్చు చేయగలిగారు. మరో 7 రంగాల్లో 80 శాతానికి పైగా నిధులు వినియోగించారు.

సామాజిక భద్రత, సంక్షేమానికి జరిపిన కేటాయింపుల్లో గత తెలుగుదేశం ప్రభుత్వం 111 శాతం మేరకు నిధులను వినియోగించుకోగా, జగన్ రెడ్డి ప్రభుత్వం 80 శాతం మేరకే కేటాయింపులను వినియోగించుకుంది.

## టీడీపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్



అమరావతి: అసెంబ్లీ నుంచి వరుసగా రెండో రోజూ పలువురు టీడీపీ సభ్యులను స్పీకర్ తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేశారు. బుధవారం సభ ప్రారంభమైన వెంటనే రైతాంగ సమస్యలపై చర్చించాలంటూ టీడీపీ వాయిదా తీర్మానాన్ని ప్రవేశ పట్టింది. అయితే, ఈ తీర్మా నాన్ని స్పీకర్ తమ్మినేని సీతారామ్ తిరస్కరిం చారు. తామిచ్చిన తీర్మానంపై చర్చ చేపట్టాల్సిందేనంటూ టీడీపీ సభ్యులు పట్టుబట్టారు. అక్కా రైతులను దోపిడీ చేసిన ప్రభుత్వం నశిం చాలని నినాదాలు చేశారు. స్పీకర్ పోడియంను చుట్టుముట్టిన టీడీపీ సభ్యులు...పోలవరం కట్ట లేని అసమర్థ ప్రభుత్వం అని నినదించారు. పంట బీమా, ఇన్ పుట్ సబ్సిడీని మర్చిపోయిన ప్రభుత్వం అని నినాదాలు చేశారు. దగా ప్రభుత్వం, ధాన్యం దోపిడీ చేసిన ప్రభుత్వం నశించాలి అని నినదించారు. ఈ క్రమంలో సభలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. స్పీకర్ వారిస్తున్నా టీడీపీ సభ్యులు వెనక్కి తగ్గలేదు. దీంతో ఎమ్మెల్యేలు నందమూరి బాలకృష్ణ, బెందాళం అశోక్, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, గణబాబు, వెలగపూడి రామకృష్ణబాబు, నిమ్మల రామానాయుడు, ఏలూరి సాంబశివరావు, డోలా బాల వీరాంజనేయస్వామిని ఒక రోజుపాటు స్పీకర్ తమ్మినేని సీతారామ్ సస్పెండ్ చేశారు. అయితే, సభ నుంచి వెళ్లేందుకు వారు నిరాకరించడంతో మార్షల్స్ రంగంలోకి దిగారు. టీడీపీ సభ్యులను బలవంతంగా బయటకు తీసుకెళ్లారు.

చైతన్యరథం

# రైతు సమస్యలపై చర్చించే ధైర్యం జగన్‌రెడ్డికి లేదు

- వాస్తవాలు వెల్లడైతే అన్నదాతలు ఛీకొడతారని భయం
- ఒక్కో రైతు కుటుంబంపై రూ.2.45 లక్షల అప్పుల భారం
- జగన్ పాలనలో 4 వేలకు పైగా రైతుల ఆత్మహత్యలు
- ధ్వజమెత్తిన టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు

అమరావతి: రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ఇరిగేషన్ రంగం దుస్థితి, అధోగతి పాలైన వ్యవసాయ రంగంపై చర్చించే ధైర్యం ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి లేదని టీడీపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విమర్శించారు. శాసనసభ నుండి టీడీపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్ అనంతరం ఎమ్మెల్యేలు నిమ్మల రామానాయు డు, మంతెన రామరాజు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, బీటీ నాయుడు అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. వాస్తవాలు బయటకొస్తే రైతు లు తనను, తన ప్రభుత్వాన్ని ఛీ కొడతారన్న భయం తోనే జగన్‌రెడ్డి టీడీపీ వాయిదా తీర్మానంపై చర్చ లేకుండా చేశాడని విమర్శించారు. జగన్‌రెడ్డి అసమర్థ, అరాచక పాలనలో రైతు ఆత్మహత్యల్లో దేశంలోనే మన రాష్ట్రం 3వ స్థానంలో ఉంటే, కౌలు రైతుల ఆత్మహత్య ల్లో 2వ స్థానంలో ఉందన్నారు. ఇక రైతు కుటుంబాలపై ఉన్న అప్పుల్లో ఏపీ ఏకంగా దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని ధ్వజమెత్తారు. జగన్‌రెడ్డి వచ్చాక ఒక్కో రైతు కుటుంబంపై రూ.2.45లక్షల కోట్ల అప్పుల భారం వేసి సరికొత్త రికార్డు నెలకొల్పాడన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఇప్పటివరకు 4వేలకు పైగా అన్నదాతలు ఆత్మహత్య లకు పాల్పడ్డారు. రైతు సమస్యలపై ఉభయ సభల్లో గంటసేపు చర్చకు కూడా ఇష్టపడలేదంటే ఈ ప్రభు త్వం, ఈ ముఖ్యమంత్రి రైతుద్రోహులు కాక ఏమవుతా రని ప్రశ్నించారు.

### ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వం: నిమ్మల రామానాయుడు

సంక్షోభంలో ఉన్న వ్యవసాయరంగం, నిర్వీర్యమై పోయిన సాగునీటి ప్రాజెక్టులపై టీడీపీ ఇచ్చిన వాయి దా తీర్మానాన్ని స్పీకర్ తిరస్కరించడం చూస్తే, రైతుల సమస్యలపై, ఇరిగేషన్ రంగం దుస్థితిపై చర్చించడానికి జగన్ సర్కార్ ఇష్టపడటం లేదని స్పష్టమయిందని టీడీఎల్పీ ఉపనేత నిమ్మల రామానాయుడు అన్నారు. 5 ఏళ్ల జగన్‌రెడ్డి పాలన మొత్తం వ్యవసాయరంగ వ్యతిరేక విధానాలతో ముందుకు సాగింది అనేది కాదనలేని వాస్తవం. కౌలు రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే 2వ స్థానంలో ఉంటే, రైతుల ఆత్మహత్యల్లో 3వ స్థానంలో



ఉండటాన్ని బట్టే జగన్ ప్రభుత్వం ఎంతటి రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందో అర్థం చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా రైతు కుటుంబాలపై ఉన్న అప్పుల్లో కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే ముందు వరసలో ఉంది. రాష్ట్రంలోని ఒక్కో రైతు కుటుంబంపై రూ.2.45లక్షల అప్పు ఉందని రామానాయుడు చెప్పారు.

### ధాన్యం కొనుగోళ్లలోనూ తీసికట్టే

టీడీపీ ప్రభుత్వం ఉచితంగా రైతులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తే, జగన్‌రెడ్డి దాన్ని ఎత్తేసి రైతుల మోటార్లకు మీటర్లు పెట్టడానికి సిద్ధమయ్యాడు. ఒక్క మాటలో చెప్పాలంటే కేంద్రప్రభుత్వ నిబంధనలకు తలొగ్గి, రైతుల మెడలకు ఉరి తాళ్లు బిగించడానికి సిద్ధ పడ్డాడు. ఏటా ప్రతి రైతుకి రూ.13,500లు ఇస్తానన్న జగన్ రెడ్డి చివరకు అధికారంలోకి వచ్చాక కేవలం రూ.7,500లతో సరిపెట్టాడు. జగన్ రెడ్డి నిర్వాకంతో ఒక్కోరైతు సంవత్సరానికి రూ.6వేల చొప్పున, ఐదేళ్లలో రూ.30వేలు నష్టపోయాడు. ధాన్యం కొనుగోళ్లలో కూడా జగన్ సర్కార్ ఘోరంగా విఫలమైంది. 2022-23 సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వం 1.31కోట్ల మెట్రి క్ టన్నుల ధాన్యం కొనుగోలు చేస్తే, ఏపీ ప్రభుత్వం మాత్రం కేవలం 49.54 మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే రైతుల నుంచి కొనుగోలు చేసింది. ధాన్యా గారంగా పిలవబడే గోదావరి జిల్లాల్లో ధాన్యం కొను గోళ్ల పేరుతో రైతుల్ని దోచుకున్నారు. 75కేజీలకు అద నంగా 10కేజీల ధాన్యం ఇస్తేనే కొంటామనే నిబంధన పెట్టి, రైతుల కష్టాన్ని వైసీపీ నేతలు దోచుకున్నారు. తేమ ఎక్కువని, రంగు మారిందని.. ఇతర సాకులు చెప్పి మరీ రైతుల కష్టాన్ని దోచేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రికి తన శాఖలో ఏం జరుగుతోందో తెలి యదు గానీ, ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి దోపిడీ లేదని సమర్థించుకున్నాడు. సాధారణంగా రైతులు ధాన్యం అమ్ముకుంటే వెంటనే వారికి డబ్బులు వస్తాయి. కానీ జగన్‌రెడ్డి రైస్ మిల్లుల ద్వారా కొనుగోళ్లు జరిపి, ముందు ధాన్యం తీసుకొని, తరువాత ఎప్పుడో రైతులకు డబ్బులు చెల్లించే దుస్థితి తీసుకొచ్చాడు. జగన్ రెడ్డి గొప్పగా చెబుతున్న రైతు భరోసా కేంద్రాలు రైతు దోపిడీ కేంద్రాలుగా మారాయి. ఉచిత పంటల బీమా అందిస్తానని చెప్పి రైతుల్ని మోసగించిన జగన్ రెడ్డి, చివరకు ప్రభుత్వం తరుపున చెల్లించాల్సిన సొమ్ము కూడా చెల్లించకుండా రైతుల్ని నిండా ముంచేశాడు. ప్రకృతి విపత్తులు, తుఫాన్ల వల్ల నష్టపోయిన రైతులకు పైసా కూడా ఇన్‌పుట్ సబ్సిడీ సాయం అందించలేదు. వాస్తవంగా రైతులు ప్రకృతి విపత్తుల వల్ల రూ.30వేల కోట్ల విలువైన పంట ఉత్పత్తులు నష్టపోతే, జగన్‌రెడ్డి ప్రభుత్వం వారికి కేవలం రూ.2వేల కోట్ల సాయంతో సరిపెట్టింది. దశాబ్దాల నుంచి రైతులకు సేవలందిస్తున్న సహకార డెయిరీలను నిర్వీర్యం చేసిన జగన్‌రెడ్డి, తన కమీషన్ల కక్కుర్తితో అమూల్ వంటి సంస్థలను తెరపైకి తెచ్చాడు. లీటర్ పాలకు రూ.4ల బోనస్ ఇస్తానని చెప్పి పాడి రైతుల్ని వంచించాడు. ఆక్వా రైతులు ఏకంగా రాష్ట్రం లో క్రాప్ హాలిడే ప్రకటించారు. టీడీపీ ప్రభుత్వంలో ఆక్వాసాగు, ఉత్పత్తిలో రాష్ట్రం దేశంలోనే తొలిస్థానంలో నిలిచింది. ఆక్వా రైతుకు యూనిట్ విద్యుత్ కేవలం రూ.1కే చంద్రబాబు అందిస్తే, జగన్ రెడ్డి ఆక్వాజోన్, నాన్ ఆక్వాజోన్ అనే నిబంధనలు పెట్టి, లక్షల్లో ఉన్న ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ ఎత్తేసి మొత్తం ఆక్వారంగాన్నే నాశనం చేశాడు. మరోపక్క ఈ ప్రభుత్వంలో ఆక్వా సీడ్, ఫీడ్ ధరలు కూడా భారీగా పెరిగాయని రామానాయుడు విమర్శించారు.

### పోలవరం ప్రాజెక్ట్‌ను గోదాట్లో ముంచేశాడు

చంద్రబాబునాయుడు సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి, జాతీయ ప్రాజెక్ట్ అయిన పోలవరాన్ని 72 శాతం పూర్తిచేశారు. సాగు విస్తీర్ణం పెంచడం కోసం పట్టిసీమను నిర్మించారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సాగునీటి రంగం పూర్తిగా పడకేసింది. పోలవరం పనులు ఎక్కడివక్కడ నిలిపేసి, చివరకు జాతీయ ప్రాజెక్ట్ పోలవరాన్ని గోదాట్లో ముంచేశారు. ఇలాంటి వాస్తవాలు బయటకు వస్తే, రైతులు తనను ఛీ కొడతారన్న భయంతోనే జగన్ రెడ్డి టీడీపీ ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చ జరక్కుండా చేశాడని రామానాయుడు అన్నారు.

### పత్రికల్లో వచ్చిన కథనాలతో స్పీకర్‌లో అసహనం

స్పీకర్ ముఖంలో అసహనం..ఆందోళన కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. ఆయన సొంత జిల్లాకు సంబంధించిన ఒక ప్రజాప్రతినిధి కుటుంబ అవినీతి గురించి పేరు ప్రస్తావించకుండా ఒక పత్రికలో వచ్చిన కథనం చూశాక, ఆయన తీవ్రమైన అసహనానికి గురై, ఆ ప్రభావంతోనే మమ్మల్ని సస్పెండ్ చేశారని అనిపించిందని రామానాయుడు అన్నారు.

## రైతు ఆత్మహత్యల్లో అగ్రస్థానంలో నిలపడమేనా ప్రగతి

**- దువ్వారపు రామారావు**



రైతాంగ సమస్యలపై టీడీపీ ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమే కాకుండా 10 మంది టీడీపీ సభ్యుల్ని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడా న్ని టీడీపీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు తీవ్రంగా ఖండించారు. కౌన్సిల్ లోకూడా మేం రైతాంగ సమ స్యలపై వాయిదా తీర్మానం ఇచ్చాం. కానీ అక్కడ కూడా ప్రభుత్వం చర్చ చేపట్టలేదు. రైతు ఆత్మహత్య ల్లో రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నిలపడమే జగన్‌రెడ్డి సాధించిన రైతు ప్రగతి. రైతులకు ఎరువు లు, విత్తనాలు కూడా అందించలేని దౌర్భాగ్యపు స్థితి లో జగన్‌రెడ్డి సర్కార్ ఉంది. టీడీపీ ప్రభుత్వం ఆక్వా రైతులకు 50శాతం సబ్సిడీపై అనేక పరికరాలు అందించింది. అన్నదాతా సుఖీభవ కింద రూ.4వేల కోట్లను చంద్రబాబునాయుడు రైతులకు అందించా రు. రైతు రుణమాఫీ కింద రూ.15వేల కోట్ల అప్పు లు మాఫీచేయడం ద్వారా చంద్రబాబు రైతాంగానికి అన్ని విధాలా అండగా నిలిచారు. సకాలంలో ఇన్ పుట్ సబ్సిడీ, పంటలబీమా సాయం అందిం చారు. తమ గోడుపట్టించుకోని ఈప్రభుత్వానికి బుద్ధి చెప్ప డానికి రాష్ట్రరైతాంగం సిద్ధంగా ఉందని రామారావు స్పష్టం చేశారు.



## రైతుల సమస్యలపై చర్చకు ఒప్పుకోలేదు

**- బీటీ నాయుడు**

శాసనమండలిలో టీడీపీ సభ్యులు అందరం రైతుల సమస్యలపై చర్చకు పట్టుబట్టి, వాయిదా తీర్మానం ఇస్తే కౌన్సిల్ ఛైర్మన్ మా తీర్మానాన్ని తిరస్కరించారని టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. కౌన్సిల్ లో బడ్జెట్‌పై చర్చ 11 గంటలకు జరుగుతుంది కాబట్టి, 10గంటల నుంచి రైతుల సమస్యలపై చర్చించాలని కోరితే ఛైర్మన్ కుదరదు అన్నారు. రైతుల సమస్యల పై చర్చించడానికి ప్రభుత్వం ఇష్టపడలేదు గానీ.సభా సమయాన్ని గంటలపాటు వృథా చేస్తోంది. దేశంలో అత్యధిక అప్పులభారం ఉన్నది ఏపీ రైతులపైనే.ఒక్కో రైతుకుటుంబంపై రూ.2.45లక్షల అప్పుఉంది.దేశం లో మరే రాష్ట్రంలో ఇంత భారీస్థాయిలో రైతులపై అప్పులులేవు.జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకే రాష్ట్రంలో 4వేల మంది రైతులు చనిపోయారు. కార ణం జగన్‌రెడ్డి అతని ప్రభుత్వం అనుసరించిన రైతు వ్యతిరేకవిధానాలేనని బీటీనాయుడు విమర్శించారు.

### జగన్‌రెడ్డి రైతు ద్రోహి

రైతు భరోసా కేంద్రాలు వైసీపీ కార్యకర్తలకు కల్ప తరువుల్లా మారాయి.పోలవరం ప్రాజెక్ట్‌పై నీటిపారు దలశాఖ మంత్రికి అవగాహన ఉండదు. వ్యవసా యం గురించి సదరుశాఖ మంత్రికి ఏమీతెలియదు. పౌరసరఫరాల శాఖమంత్రికి ఖరీఫ్, రబీల్లో ఎంత ధాన్యం రైతుల నుంచి వస్తుంది.. ప్రభుత్వం ఎంత కొనాలనేది తెలియదు. ఇలాంటి మంత్రులు రైతాం గాన్ని, వ్యవసాయరంగాన్ని ఉద్ధరిస్తారా? జగన్‌రెడ్డి, వైసీపీ ప్రభుత్వం ముమ్మాటికీ రైతుద్రోహులనే అని బీటీ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆక్వారైతులపై విద్యుత్ ఛార్జీల భారం: మంతెన రామరాజు



అసెంబ్లీలో టీడీపీ ఇచ్చిన వాయిదా తీర్మానంపై చర్చకు ప్రభుత్వం ఏ మాత్రం సుముఖంగా లేదని ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు అన్నారు. రాష్ట్ర రైతాంగం సమస్యలపై ఇచ్చిన వాయిదా తీర్మానంపై ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేసింది? ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ రూ.1.50 పైసలకు ఇస్తు న్నట్టు గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం చెప్పించింది. ఎంతమందికి ఇస్తున్నారంటే 60వేల మంది ఆక్వా రైతులకు అని చెప్పారు. కానీ ఇంతకు ముందు ఆక్వా రైతులు ఎంత విద్యుత్ వాడేవారు..ఇప్పుడు ఎంత వాడుతున్నారో ప్రభుత్వం చెప్పాలి. 60వేల మంది రైతులు రోజుకి కోటి యూనిట్ల విద్యుత్ వాడుతున్నా రా.. లేక 30 లక్షల యూనిట్ల విద్యుత్ వాడుతున్నారా అనేది చెప్పకుండా మేం రూ.1.50 పైసలకే ఇస్తున్నా మని ప్రభుత్వం చెప్పుకోవడం బాధాకరం. వాస్తవంగా ప్రభుత్వ సబ్సిడీలు, రాయితీలు లేక రాష్ట్రవ్యాప్తంగా ఆక్వారంగం పూర్తిగా కుదేలైంది. టీడీపీ ప్రభుత్వంలో తమకు ఎలాంటి ఇబ్బందులులేవని, వైసీపీ ప్రభుత్వం వచ్చాకే పాతబకాయిల పేరుతో తమపై అధికంగా విద్యుత్‌ఛార్జీల భారం మోపి వేధిస్తోందని ఆక్వారైతు లు బోరుమంటున్నారని రామరాజు అన్నారు.

### కాలువలు కూడా బాగుచేయించలేని ప్రభుత్వం

వ్యవసాయ రంగానికి కానీ, ఆక్వా సాగుకి కానీ పంటకాలువలు చాలా ముఖ్యం. వాటిని ఎప్పటికప్పు డు బాగుచేయాలి. వాటిలోని పూడిక తీయడం.. గుర్రపు డెక్క వంటి వాటిని తొలగించడం చేయాలి. కానీ ఈ ప్రభుత్వం అలాంటి ఆలోచన ఎప్పుడూ చేయలేదు. నీటికాలువలు పూర్తిగా నాచు,గుర్రపుడెక్క, బురదతో నిండి పోవడంతో పొలాలకు, చెరువులకు నీరు అందని పరిస్థితి. ఆక్వాసాగుకి ముఖ్యమైన ఫీడ్, సీడ్ ధరలు భారీగాపెంచారు. ఫీడ్ యాక్ట్, సీడ్ యాక్ట్ ను క్షేత్రస్థాయిలో అమలుచేయడం సాధ్యం కాదని చెప్పినా ఈ ప్రభుత్వం వినకుండా గుడ్డిగా ముందు కెళ్లింది. పెరిగిన డీవోఆర్‌బీ ధరల్ని కట్టడి చేయడంలో విఫలమైంది. కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధులతో రైతు భరోసా కేంద్రాలు నిర్మించిన జగన్ ప్రభుత్వం, వాటి లో రైతులకు ఎలాంటి సేవలు ఎంత సమయంలో అందిస్తున్నారో చెప్పాలి. రైతులకు అవసరమైన విత్తనాలు, పురుగుమందులు, ఎరువులు ఏవీ రైతు భరోసా కేంద్రాల్లో లభించడం లేదు. ఇలాంటి సమస్యలపై రైతుల పక్షాన చర్చించడం కోసం తెలుగుదేశం పార్టీ వాయిదా తీర్మానం ఇస్తే, దానిపై చర్చకు ప్రభుత్వం వెనకడుగు వేసింది. కేవలం సొంత మీడియా ద్వారా ప్రచారం చేసుకోవాలనే ఆరాటం కోసం ప్రభుత్వం అసెంబ్లీని నిర్వహిస్తోంది తప్ప, నిజంగా ప్రజలు, వారి సమస్యల పరిష్కారం కోసం కాదు. ప్రభుత్వం ఎంత మూర్ఖత్వంగా వ్యవహరించినా మేము వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. రేపు మరలా మరో అంశం పై వాయిదా తీర్మానం ఇస్తామని రామరాజు తేల్చిచెప్పారు.

చైతన్యరథం

# జగన్ చివరి బడ్జెట్

# అర్ధసత్యాలు.. అసత్యాలు.. అబద్ధాలు

- కేటాయింపులు జాస్తి, ఆదాయం నాస్తి
- ఆకాశంలో అప్పులు,పాతాళంలో ఖర్చులు

మళ్లీ ఇంకోసారి భారీ అంచనాతో రూ.2,86,389.27 కోట్లమేర ఈ ఏడాది బడ్జెట్ ఇచ్చింది వైసీపీ ప్రభుత్వం. గత ఐదేళ్లలో వైకాపా బడ్జెట్లు ఎప్పుడూ భారీ అంచనాలతోనే వెలువడ్డాయి. ఆదాయ అంచనాలూ భారీగానే వుంటాయి. ఎటోచ్చీ ఒక్క సంవత్సరం చివరిలో కూడా బడ్జెట్ ఆదాయ అంచనాలుకానీ, ఖర్చు అంచనాలుకానీ బడ్జెట్ అంకెలతో సరిపోయిన పాపాన పోలేదు. బడ్జెట్ అనేది వైకాపా అయిదేళ్ల ప్రభుత్వంలో ఒక విలువ లేని చెత్తబుట్టలాగా అయింది. బడ్జెట్‌లోని అంకెలకి సంవత్సరాల కొద్దీ ఆపాదించబడిన పవిత్రతను ఏమాత్రం ఖాతరు చేయని పరిస్థితి. ఇది ఎన్నికల ముందు కేవలం మూడు నెలలకుగానూ ఇవ్వబడిన ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ కాబట్టి ఇప్పుడిచ్చిన కేటాయింపులన్నీ మూడు నెలలకు మాత్రమే. అందువలన, కేటాయింపులకంటే అసలు ఇప్పటి దాకా ఆదాయపరంగా సాధించినవేమిటో చూడడమే ఈ బడ్జెట్ పరిశీలనలో ముఖ్యాంశము.

క్రితం సంవత్సరం రూ.2,60,868 కోట్లకంటే, 26వేల కోట్లు ఎక్కువతో 2024-25 బడ్జెట్ వచ్చింది. ప్రభుత్వం అసెంబ్లీలో చెప్పింది కాబట్టి, ప్రజలు నమ్మగలగాలి. కానీ మీ కేటాయింపులు ఎప్పుడూ భారీనే. ఆదాయమే అందుకు అనుగుణంగా ఉండదు ఎప్పుడూ. ఎలా నమ్మాలి మరి మిమ్మల్ని?

నడుస్తున్న సంవత్సరంలో రాష్ట్రానికి డిసెంబర్ నాటికి కాగ్ ప్రకారం, స్వంత పన్నులు, కేంద్రం గ్రాంట్లు, పన్నుల వాటా అంతా కలిపి వచ్చిన ఆదాయం కేవలం రూ.1,19,125.85 మాత్రమే. వైకాపా 2023-24 బడ్జెట్ అంచనా ప్రకారం రూ.2,06,224 కోట్లుగా వుండి వుండాలి. అంటే 2023-24 అంచనాలలో కేవలం 57 శాతమే సాధించాము. గత తొమ్మిది నెలల ఆదాయాన్ని అంచనాగా తీసుకొంటే, మార్చినాటికి వచ్చే ఆదాయం రూ.1,58,886 కోట్లు మాత్రమే! అప్పటికీ 60 శాతమే! మిగతా నలభై శాతం అప్పులమయమే. పోనీ ఇదేమైనా ఈ సంవత్సరంలో కొత్తగా వచ్చిందా? గడచిన ఐదేళ్లలో ఇదే తంతు. బడ్జెట్‌లో కేటాయింపుల అంకెలు భారీగా వుంటాయి. ఆదాయాలు జానబెత్తెడు మాత్రమే.

నడుస్తున్న సంవత్సరానికి నిన్నటి బడ్జెట్లో మొత్తం ఆదాయంగా, అంటే 2024 మార్చిదాకా రూ.1,96,703 కోట్లుగా చూపించారు. కానీ 2023 డిసెంబర్ మాసందాకా కాగ్ ఇచ్చిన లెక్కల ప్రకారం వచ్చింది, రూ.1.19,125 కోట్లు మాత్రమే. అంటే, నిన్నటి రోజున అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ పత్రాల ప్రకారం అంత డబ్బు రావాలంటే, జనవరి -మార్చి వరకు రాష్ట్రానికి, ఆదాయం మాత్రమే రూ. 77,578 కోట్లు రావాలి. అంటే, నెలకు రూ.25,859 కోట్లు. మొదటి తొమ్మిది నెలల్లో దాంట్లో సగం కూడా ఎప్పుడూ రాలేదు. అంటే మీ అంచనాలకి, మీరు బడ్జెట్లో చెప్పే ఖర్చుకి ఎప్పుడూ సంబంధం ఉండదు. బడ్జెట్‌లో భారీ అంచనాలు. వచ్చేదేమో బొటాబొటి ఆదాయాలు. మాటలు మాత్రం ఘనం. చేతలు శూన్యం.

క్రితం బడ్జెట్లో రూ.53,611 కోట్లు అప్పు తీసుకొంటామని చెప్పారు. కానీ డిసెంబర్ 2023 నాటికే, 69,716.33 కోట్లు అప్పు చేసారు. అసలు మీకు కేంద్రం ఈ సంవత్సరం డిసెంబర్ దాకా ఇచ్చిన అప్పుల లిమిట్ కేవలం రూ.30,275కోట్లు మాత్రమే. రెండింతలు అప్పుల కోసం కేంద్రాన్ని ఎలా మస్కా కొట్టించారో దేవుడి కెరుక.

సరే మీరు గత సంవత్సరం పెట్టిన ఖర్చు విషయానికొస్తే, కాగ్ ప్రకారం డిసెంబర్ నాటికి రూ.1,88,324 కోట్లుగా చూపించారు. అంటే, రాష్ట్రం పెట్టిన ఆ ఖర్చులో ఇప్పటిదాకా చేసిన అప్పులు-రూ.69,716.33 భాగమే కాబట్టి, సంపాదించిన ఆదాయం కాకుండా, 38శాతం అప్పుచేసి ఖర్చు పెట్టాము. కేంద్రం మమ్మల్ని రూ.30,275 కోట్లు డిసెంబర్ దాకా అప్పు తెచ్చుకోమ్మందని వాదిస్తే కూడా, కేంద్రం చెప్పిన దానికంటే అదనంగా 39,500 కోట్లు అప్పు చేసారు. అంటే, పెట్టిన 1,88,324 కోట్ల ఖర్చులో 20 శాతం కేంద్ర ప్రభుత్వ అనుమతితో సహా ఏ రకమైన అనుమతి లేకుండా అప్పు చేసి పెట్టిన ఖర్చు. కాగ్ తెలిపిన 2023-24 బడ్జెట్ ప్రకారం డిసెంబర్ నాటికి మన రాష్ట్రం సరైన ఆదాయం వచ్చివుంటే, 2,16, 334 కోట్లు ఖర్చు పెట్టి వుండాలి. కానీ పెట్టింది రూ.1,88,324 కోట్లే. రూ.69,716 కోట్లు అప్పు. దాంట్లో 39,500 కోట్లు అనుమతి లేని అదనపు అప్పు చేసి కూడా, డిసెంబర్ దాకా బడ్జెట్‌లో చెప్పిన దానికంటే రూ.28010కోట్లు తక్కువ ఖర్చుపెట్టారు. అంటే, క్రితం బడ్జెట్‌లో చెప్పిన ఆదాయ వ్యయాలకి ఏమాత్రం సంబంధంలేదు. ఆ ఆదాయాన్ని సంపాదించడానికి చేస్తున్న అప్పులకి, చేయాల్సిన అప్పులకి అసలు సాపత్యం లేదు. మరి ఇప్పటి బడ్జెట్‌ని మాత్రం నమ్మేదెట్లా అధ్యక్షా?

నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో ఖచ్చితంగా 2023-24లో చెప్పిన ఖర్చును ఎటువంటి పరిస్థితులలో రాష్ట్రం చేరుకోదు అని చెప్పచ్చు. నిన్నటి బడ్జెట్లో ఈ సంవత్సరం మార్చినాటికి రివైజ్డ్ రెవెన్యూ ఖర్చు రూ.2,28,237 కోట్లుగా చూపారు. ప్రతిపాదింపబడిన 2024-25 సంవత్సర రెవిన్యూ ఖర్చు రూ.2,30,110 కోట్లేనట. అంటే కేవలం రెండు వేల కోట్లే తక్కువ, బడ్జెట్ 26 వేల కోట్లు పెరిగినా సరే.. ఎలాగూ తాము



ఉండము అనే ఉద్దేశ్యంతోనేమో ఈ సంవత్సరంలోనే మొత్తం చెప్పేశారు, అబద్ధాలైనా సరే.

రాష్ట్ర స్వంత పన్నుల ఆదాయం ఏమైనా పెరిగిందా అంటే అదీ లేదు. 2023-24 డిసెంబర్‌దాకా రూ. 91,136 కోట్లు. అంటే ఇవే అంచనాలు వేసుకొంటే 1,21,514 కోట్లు. 2023 మార్చినాటికి 1,16,202 కోట్లు. అంటే స్వంత ఆదాయం మీద వృద్ధి 6శాతం కూడా లేదు. స్వంత పన్నుల ఆదాయం వృద్ధి లేకపోవడంతో రెవెన్యూ ఆదాయం మరియు రెవెన్యూ ఖర్చు మధ్యన అంతరమైన రెవెన్యూ లోటు విపరీతంగా పెరిగి కాగ్ రెక్కల ప్రకారం డిసెంబర్ నాటికి రూ.49996 కోట్లకి చేరింది. బడ్జెట్‌లో రివైజ్డ్ అంచనాలు అని ప్రభుత్వం కేవలం రూ.22,316 కోట్లకు తగ్గించి చూపించింది కానీ,ఆదాయం జనవరి-మార్చిలో రూ.77,578 కోట్లు వచ్చే అవకాశం ఏమాత్రం కనపడటం లేదు. తొమ్మిది నెలల ఆదాయాన్ని లెక్కేస్తే, 2023-24 సంవత్సరానికి 55,000కోట్ల రెవెన్యూ లోటు కచ్చితంగా వుంటుంది. ఈ సంవత్సరమే కాదు, గత ఐదేళ్లలో రెవిన్యూ వృద్ధి పాజిటివ్‌లో వున్న సంవత్సరమే లేదు. వెరసి ఈ బడ్జెట్ గత అయిదు సంవత్సరాల లోటు బడ్జెట్ క్రమంలో శిఖరానికి చేరింది. రెవెన్యూ లోటు, ఫిస్కల్‌లోటు విపరీతంగా పెరిగిపోతూ అసలు బడ్జెట్ అనే పత్రానికి అర్థంలేకుండా అయిపోయింది. ఆదాయం పెద్దగా పెరగకుండా, బడ్జెట్‌లో కేటాయింపులు చేసేస్తూ,ఆకేటాయింపులు చేరడానికి వల్లమాలిన అప్పులు చేస్తూ, అయినా కూడా యాభై వేల పైన రెవెన్యూ లోటును మోస్తూ వచ్చింది.

ఇక తమ 5 సంవత్సరాల విజయాలు అంటూ ప్రభుత్వం కొన్ని అబద్ధాలను కూడా చెప్పింది అసెంబ్లీలో. 2018-19లో అప్పటి టీడీపీ ప్రభుత్వములో జీఎస్డీపీలో 14వ స్థానంలో వున్నట్టు (వాస్తవానికి బిహార్‌తో పాటుగా ఒకటో స్థానం -బాక్స్‌లో వివరణ), ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వీళ్లే మొదటి సారిగా దేశంలో మొదటి స్థానం పొందినట్టు (2016 ప్రారంభించినప్పటి నుండి, మన రాష్ట్రం ఎప్పుడూ మొదటి ఒకటి లేదా రెండు స్థానాల్లోనే వుంది), మత్స్య సాగు ఇప్పుడే నెంబర్ 1 స్థానం వచ్చినట్టు (తెలుగుదేశం ప్రభుత్వంలోనే మొదటి స్థానంలో ఉన్నాము), పరిశ్రమల్లో మైక్రోసాఫ్ట్, జిందాల్, రిలయన్స్, అదానీ, ఇన్ఫోసిస్, గ్రాసిం ఇండస్ట్రీస్, గ్రీన్‌కో ఎనర్జీ లాంటి అనేక దిగ్గజ పరిశ్రమలు గత 4 సంవత్సరాలలో మన రాష్ట్రంలో గణనీయంగా పెట్టుబడులు పెట్టాయని (వాస్తవానికి ఇవన్నీ కేవలం ఎంఓయులు మాత్రమె కుదుర్చుకొన్నాయి, ఇంతవరకు అదానీలాంటి సంస్థలు కూడా ఏ రకమైన పెట్టుబడి పెట్టలేదు. టీడీపీ హయాముతో పోలిస్తే అప్పటి పెట్టుబడులలో కనీసం పది శాతం కూడా రాలేదు). ఇక పోలవరం గురించి ఏమేమో చెప్పింది. కానీ పోలవరం అప్పటి తెలుగుదేశం చేసిన పనులు మినహా పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందాన వుంది. మొత్తం మీద నడవలేక, నవ్వలేక వచ్చిన చివరిది, అయిదవది అయిన ఈ వైసీపీ బడ్జెట్ ఏమాత్రం రంగు రుచి వాసన లేకపోగా, విషతుల్యమైన అప్పులు మాత్రం ఆకాశానికి చేరి ప్రజలను భయవిహ్వలలను చేస్తుంది.

- నీలాయపాలెం విజయకుమార్

## అసెంబ్లీ బడ్జెట్ సమర్పణలో కూడా అబద్ధాలే!

ప్రెస్‌కాన్ఫరెన్స్‌లలో గత తెలుగుదేశపు జీఎస్డీపీ అంచనాలపై అబద్ధాలు మామూలు అయిపోయ్యాయి. కానీ బడ్జెట్ సమర్పిస్తూ కూడా బుగ్గన అబద్ధాలే చెప్పారు.


2018-19 సంవత్సరంలో 11శాతం రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటుతో 14వ స్థానంలో ఉండగా, 2023 సంవత్సరంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి రేటు 16.2 శాతానికి పెరగటం వలన 4వ స్థానానికి పురోగమించాం. -ఇదీ బుగ్గన చెప్పిన అబద్ధం.

నిజానికి 2018-19లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జీఎస్డీపీలో దేశంలోనే నెంబర్ 1గా నిలిచింది.

కానీ గత ఐదు సంవత్సరాలుగా చెబుతున్న అబద్ధాలే బుగ్గన మరోసారి చెప్పారు.

బుగ్గన బడ్జెట్లో నుంచి జాలువారిన మరో అబద్ధపు ముత్యం

21వ ఆర్థిక సంవత్సరంలో జరిపిన వ్యాపార సంస్కరణల కార్యాచరణ ప్రణాళిక ప్రకారం, సులభతర వాణిజ్యంలో మన రాష్ట్రం 'అగ్రస్థానం' కైవసం చేసుకున్నది.




# టీడీపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్ దుర్మార్గం

## టీడీపీ అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఖండన

అమరావతి: తెలుగుదేశం శాసనసభ్యులను అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అసెంబ్లీలో తెలుగు దేశం శాసనసభ్యులు రాష్ట్రంలోని సమస్యలపై ప్రశ్నించినందుకు వారిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అన్నారు, ఏపీలో రైతులు అప్పులు పాలయ్యారని రైతులను సీఎం జగన్ నమ్మించి మోసం చేశాడన్నారు. ప్రకృతి విపత్తులతో రూ. 30 వేల కోట్ల మేర నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు, రైతుల సమస్యలపై వైసీపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. దగాకోరు వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసీపీ ఓటమి ఖాయమని తేలిపోవడంతో ఆ పార్టీ నాయకులు, మంత్రులు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబును అనవసరంగా విమర్శిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. చంద్రబాబు హయాంలో దళితులకు ఎలాంటి మేలు చేయలేదని విమర్శించటం మంత్రి నారాయణ స్వామికి తగదన్నారు చంద్రబాబు దళితుల పక్షపాతి అని, జగన్ దళిత ద్రోహి అని రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిపోయిందన్నారు. చంద్రబాబు హయాంలో ప్రవేశపెట్టిన 27 దళిత సంక్షేమ పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసినప్పుడు దళితమంత్రులు కనీసం నోరు మెదకపోవడం దుర్మార్గం అన్నాని పాతర్ల రమేష్ తప్పుబట్టారు.



# చేసింది తక్కువ, గొప్పలు ఎక్కువ

- బడ్జెట్‌పై వైసీపీ సభ్యులకే ఆసక్తి లేదు
- తుగ్లక్ పాలనలో వ్యవస్థలు సర్వనాశనం
- మొత్తం రూ.12.50 లక్షల కోట్ల అప్పు చేసి, ప్రజలకు పంచింది రూ.2.50 లక్షల కోట్లే
- రైతు భరోసా కేంద్రాలు, మహిళల భద్రతపై జగన్ రెడ్డి ఏనాడైనా సమీక్షించాడా
- టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్ విమర్శలు

అమరావతి: వైసీపీ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రవేశపెట్టిన చివరి బడ్జెట్‌పై ఆ పార్టీ ఎమ్మెల్యేలే ఆసక్తి చూపించలేదని, అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు మొత్తం సభ్యుల్లో ఒక వంతు మంది కూడా సభలో లేకపోవటమే ఇందుకు నిదర్శనమని శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం టీడీపీ ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. జగన్‌రెడ్డి, అతని మంత్రులు సభలో ఎంతటి దయనీయ స్థితిలో తమకు తాము గొప్పలు చెప్పుకున్నారో ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ బడ్జెట్‌తో కలిపి జగన్ రెడ్డి సర్కార్ ఐదేళ్లలో మొత్తం రూ.12.50 లక్షల కోట్ల బడ్జెట్లు ప్రవేశపెట్టిందని, కానీ కేవలం రూ.2.50 లక్షల కోట్లు మాత్రమే ప్రజలకు డీబీటీ పద్ధతిలో అందిస్తే మిగిలిన సొమ్ము ఏమైందో అంతుబట్టని రహస్యంగా ఉందని, చివరికి కాగ్ కు కూడా ఏమీ తెలియదని అశోక్ తప్పుబట్టారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుభరోసా కేంద్రాల పనితీరు, వాటిద్వారా రైతులకు అందుతున్న ప్రయోజనాలపై జగన్ రెడ్డి ఏనాడైనా సమీక్ష చేశాడా అని ప్రశ్నించారు.

అన్ని వ్యవస్థల్ని నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి, చివరకు రైతులు, మహిళలు, యువత సహా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను దారుణంగా వంచించాడు. జగన్ రెడ్డి చాలా గొప్పగా చెప్పే రైతుభరోసా కేంద్రాల పనితీరుపై ఏనాడైనా సమీక్ష చేశారా? ఆర్థిక మంత్రి బుగ్గన ఎప్పుడైనా వాటి స్థితిగతులపై, వాటి వల్ల రైతులకు అందుతున్న ప్రయోజనాలపై ఆలోచించారా? ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతుభరోసా కేంద్రాల వల్ల ఎన్ని గ్రామాల్లో, ఎందరు రైతులకు ఎలాంటి మేలు జరిగిందో ముఖ్యమంత్రి చెప్పగలడా? రైతుభరోసా కేంద్రాల్లో ఎన్ని ప్రభుత్వ భవనాల్లో నడుస్తున్నాయో చెప్పగలరా? తమకు అవసరమైన విత్తనాలు, ఎరువుల కోసం రైతులు ముందే డబ్బు కట్టినా, అందించలేని స్థితిలో రైతు భరోసా కేంద్రాలు ఉన్నాయి. కనీసం రైతులకు ధాన్యం సంచులు కూడా అందించలేని దుస్థితిలో ఈప్రభుత్వం ఉంది. కళ్లెదురుగా రైస్ మిల్లులు కనిపిస్తున్నా రైతులు ఎక్కడో దూరంగా ధాన్యం అమ్ముకునే పరిస్థితి ఎందుకు వచ్చింది? రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంట ఉత్పత్తులు అమ్ముకోవడానికి కూడా ఎందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఆఖరికి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో నేలపై కూర్చొని నిరసన తెలిపేవరకు ఈ ప్రభుత్వం రైతుల తరుపున చెల్లించాల్సిన పంటలబీమా సొమ్ము చెల్లించలేని దుస్థితిలో ఉంది. తక్కువ వర్షపాతం నమోదైనా, రాష్ట్రంలో తీవ్రమైన కరువు ఏర్పడినా ప్రభుత్వానికి కరువు మండలాలు ప్రకటించడానికి మనసు రాలేదని అశోక్ విమర్శించారు.

## కన్నెత్తి కూడా చూడని కంపెనీలు

వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రానికి ఐటీ కంపెనీలు, పరిశ్రమలు ఎందుకు రాలేదని ప్రశ్నిస్తే ఐటీశాఖ మంత్రి "కోడి ఇప్పుడే పొదిగింది.. గుడ్లు పెడుతుంది..



అవి పిల్లలు కావడానికి సమయం పడుతుంది" అని చెప్పిన మాటలు ఆంధ్రరాష్ట్ర ప్రజానీకాన్ని దేశంలో నవ్వులపాలు చేశాయి. జగన్‌రెడ్డి ఆలోచనా విధానాలతో రాష్ట్ర యువత భవిత ఏమవుతుందో ఏనాడైనా ప్రభుత్వం ఆలోచించిందా? కమీషన్ల కోసం, అవినీతి సంపాదన కోసం ప్రభుత్వం వ్యవహరించిన తీరుతో రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాకపోగా, ఉన్నవి కూడా ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. వేలకోట్ల పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలు పొరపాటున కూడా ఏపీ వైపు కన్నెత్తి కూడా చూడకుండా చేసింది జగన్‌రెడ్డి కాదా అని అశోక్ ప్రశ్నించారు. ఉద్యోగాలు లేక, ఉపాధి లేక యువత పెడదారి పడుతున్నారు. జగన్ పాలనలో రాష్ట్రాన్ని గంజాయాంధ్రప్రదేశ్‌గా మార్చారు. టన్నులకు టన్నులు గంజాయి రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు తరలి పోతోంది. కల్తీ మద్యం, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలకు బానిసలైన యువత చివరకు ఏం చేస్తున్నా మో, ఎంత దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నామో తెలియని స్థితికి చేరారు. అందుకు కారణం ఈ ముఖ్యమంత్రి కాదా అని అశోక్ నిలదీశారు.

## మహిళల్ని ఉద్ధరించారా?

మహిళల రక్షణపై ముఖ్యమంత్రి సహా, మహిళా మంత్రులు నిస్సిగ్గుగా అబద్ధాలు చెప్పారు. రాష్ట్రంలో మహిళలు,చిన్నారులపై హత్యలు, అత్యాచారాలు, ఇతర అఘాయిత్యాలు పెరిగితే తగిన చర్యలు తీసు కోకుండా దిశా యాప్, దిశా చట్టం అంటూ కబుర్లు చెప్పారు. కేవలం కాగితాలకే ఆచట్టం పరిమితమైంది.కానీ జగన్ ప్రభుత్వం ఆ చట్టం పేరుతో పోలీస్‌స్టేషన్లు ఏర్పాటు చేసి మహిళల్ని నమ్మించే ప్రయత్నం చేసింది. జగన్ రెడ్డి మహిళలకు అందిస్తున్న ఆసరా, చేయూత కార్యక్రమాల వల్ల నిజంగా ఆడబిడ్డలకు న్యాయం జరిగిందా? 45 నుంచి 60ఏళ్ల మధ్య వయసున్న మహిళలకు చేయూత పథకం నిజంగా మేలు చేసిందా? పెరిగిన నిత్యావసరాల ధరలతో మహిళలు ముఖ్యంగా పేద, మధ్యతరగతి మహిళలు నిత్యం బాధపడుతున్నది నిజం కాదా? పెంచిన విద్యుత్‌ఛార్జీల భారంతో పేద, మధ్య తరగతి కుటుంబాలను ఈప్రభుత్వం దారుణంగా దెబ్బ తీసింది నిజం కాదా? అన్నింటికంటే ముఖ్యంగా దశలవారీగా మద్యాన్ని నిషేధిస్తానని చెప్పిన జగన్‌రెడ్డి, చివరకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని 25ఏళ్లకు తాకట్టు పెట్టి రూ.25వేల కోట్ల అప్పు తీసుకురావడం ద్వారా, భవిష్యత్ లో వచ్చే ప్రభుత్వం కూడా మద్య నిషేధం ఆలోచన చేయకుండా చేసింది నిజంకాదా? కిళ్లీకొట్లలో కూడా కల్తీ మద్యం అమ్మిస్తూ జగన్‌రెడ్డి సంపాదిస్తున్నది ఎంత? రాష్ట్ర బడ్జెట్ కంటే మద్యం అమ్మకాల ద్వారా జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో సంపాదించిందే ఎక్కువ. ఈ విధంగా మహిళల్ని దారుణంగా ఏడిపిస్తూ వారిని ఉద్ధరించానని చెప్పుకోవడం జగన్‌రెడ్డికే చెల్లిందని అశోక్ దుయ్యబట్టారు.

## ఉద్యోగుల పరిస్థితి దయనీయం

ఉద్యోగులు, ఉపాధ్యాయుల్ని వేధిస్తూ, వారికిచ్చిన హామీలు అమలుచేయకుండా పనిభారంతో, బెదిరింపులతో వారిపై కక్ష సాధింపులకు పాల్పడుతున్నారు.

ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మార్చింది జగన్ రెడ్డి కాదా? గతంలో టీడీపీ ప్రభుత్వంలో వారికి అందించిన సాయం.. ఇప్పుడు ఈ ప్రభుత్వం చేసిన మోసానికి ఎక్కడా పొంతనలేదు. ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ప్రయోజనం చేకూర్చేలా పీఆర్సీని అమలు చేయలేదు. ఐఆర్ కంటే తక్కువగా ఫిట్‌మెంట్ ఇచ్చి, వారిని జగన్ వంచించాడు. సీపీఎస్ రద్దు చేస్తానని చెప్పిన జగన్ రెడ్డి, చివరకు జీపీఎస్ అంటూ ఉద్యోగుల్ని నమ్మించి నట్టేట ముంచాడు. అవగాహన లేక సీపీఎస్ రద్దు చేస్తామని చెప్పామని, అది కుదదరని సకలశాఖల మంత్రిగా పేరున్న సజ్జల రామకృష్ణారెడ్డితో చెప్పించడం, జగన్‌రెడ్డి మోసపూరిత హామీలకు నిదర్శనం కాదా? ఏటా 5 లక్షల ఇళ్ల చొప్పున 5 ఏళ్లలో 25 లక్షల ఇళ్లు నిర్మిస్తామని, అందుకోసం రూ. 52వేల కోట్ల నిధులు కేటాయించామని చెప్పారు. కానీ ఇళ్ల నిర్మాణ పథకంలో జగన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యాడు. రూ.52 వేల కోట్లు ఇళ్ల నిర్మాణానికే కేటాయిం చినట్టు చెప్పిన జగన్ ప్రభుత్వం చివరకు ఇన్నేళ్లలో రూ.8వేల కోట్లు కూడా ఖర్చుచేయలేదు. జగనన్న ఊళ్లు ఏర్పడుతున్నాయి అంటూ ప్రజల్ని నమ్మించి వారికి ఇచ్చిన సెంటు స్థలాలు దేనికీ పనికిరాకుండా చేశారు. ప్రభుత్వమిచ్చిన ఇళ్లపట్టాలు తీసుకోవడానికి ప్రజలు ముందుకు రాని పరిస్థితి. వాగులు, చెరువులు, కొండప్రాంతాలు, శ్మశానాల పక్కన ఇళ్లస్థలాలు ఇస్తే ప్రజలు ఇళ్లు ఎలా కట్టుకుంటారో ప్రభుత్వం ఆలోచించదా? జగన్ రెడ్డికేమో భారీ ప్యాలెస్‌లు కావాలి. పేదలకేమో నివాసానికి పనికిరాని సెంటుపట్టా స్థలాలా? ఇదేమీ న్యాయమని, ఇదేం పేదల ప్రభుత్వమని అశోక్ ప్రశ్నించారు.

## 'నాడు-నేడు' పథకం పెద్దస్కామ్

'నాడు-నేడు' పథకం జగన్ రెడ్డి అమలుచేసిన పెద్ద స్కామ్ అనే చెప్పాలి. నాడు- నేడు పథకం ద్వారా ప్రాథమిక పాఠశాలల్ని విలీనం చేసిన జగన్ రెడ్డి, పాత పాఠశాల భవనాల్ని ఏం చేశాడు? కొత్తగా పాఠశాలల్లో నిర్మించిన భవనాల్లో ఎన్ని విద్యార్థులకు, విద్యాభ్యాసానికి అనువుగా ఉన్నాయి? నాడు-నేడు పథకం కింద పనులు చేసిన కాంట్రాక్టర్లు, చేయించిన ప్రధానోపాధ్యాయులు ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పులపాలైంది నిజం కాదా? జగనన్న విద్యాకానుక కింద విద్యార్థులకు అందించిన పుస్తకాలు.. యూనిఫామ్.. బూట్లు రెండునెలల్లోనే పనికిరాకుండా పోయింది నిజం కాదా? లక్షమంది ఉపాధ్యాయులు తనకు వ్యతిరేకంగా సీపీఎస్ రద్దు పేరుతో రోడ్లపైకి వచ్చారన్న అక్కసుతో జగన్ రెడ్డి వారిపై కక్ష కట్టాడు. హాజరు పేరుతో ఇబ్బందులు పెట్టి, బోధనేతర పనులు అప్పగించి పనిభారం పెంచాడు. మరోపక్క ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దారుణంగా తయారైంది. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులకు రక్షణ లేదు అనడానికి తహసీల్దార్ రమణయ్య హత్యే నిదర్శనం. అధికారుల్ని చంపుకుంటూ పోతే, ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఉంటుందా అని అశోక్ అన్నారు.

## పిచ్చితుగ్లక్ కంటే దారుణం

4ఏళ్ల 10నెలల్లో జగన్‌రెడ్డి సాధించింది ఏమిటంటే.. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలోనే మూడోస్థానంలో నిలపడం. కౌలు రైతుల ఆత్మహత్యల్లో 2వ స్థానం సాధించడం. నిరక్షరాస్యతలో 14వ స్థానం, నిరుద్యోగిత శాతంలో అగ్రస్థానం.మరో పక్క రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. పోలవరం ఎప్పుడు పూర్తవుతుందంటే సంవత్సరానికో తేదీ చెబుతున్నారు. రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేసింది కాక, ఇంకా బడ్జెట్ ప్రసంగం పేరుతో అసత్యాలు, అబద్ధాలు చెప్పి ప్రజల్ని మోసగించే ప్రయత్నం చేస్తారా? మాట్లాడితే సంక్షేమం అనిచెప్పడం తప్ప, ప్రజలకు అందుతోంది నిజమైన సంక్షేమమని ముఖ్యమంత్రి చెప్పగలడా? టీడీపీ, జనసేన నాయకులు ప్రజల వద్దకు వెళ్తే, తమకు ఏ పథకం సరిగా అందలేదని, ప్రభుత్వం ఇచ్చే సాయం ఏదీ రావడం లేదని ఎందుకు చెప్పుకుంటున్నారు? జగన్ రెడ్డికి సామంత రాజుల్లా వాలంటీర్లు వ్యవహరిస్తున్నారు. వారికి నచ్చక పోతే ఆఖరికి వైసీపీ కుటుంబాలకు కూడా ఎలాంటి పథకాలు అందకుండా చేస్తున్నారు. చెప్పినట్టు వినకపోతే పథకాలు ఆపేస్తామని టీడీపీ సానుభూతి పరుల్ని బెదిరిస్తున్నారు. ఒక్కసారి జగన్ రెడ్డి వీటన్నింటిపై ఆలోచన చేస్తే బాగుండేది. అది చేయకుండా రాష్ట్రమంటే తన జాగీర్ అన్నట్టు పిచ్చితుగ్లక్ కంటే దారుణంగా పిచ్చిపాలనతో ప్రజల్ని వేధిస్తున్నాడని అశోక్ దుయ్యబట్టారు.

### సంక్షేమంలో మేటి ఎన్టీఆర్, చంద్రబాబు

జగన్ రెడ్డి చెబుతున్న దానికి, వాస్తవ పరిస్థితికి చాలా దారుణమైన తేడా ఉంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పై ప్రజలకు అంచనాలు భారీగా ఉంటే, ప్రభుత్వం మాత్రం వారి ఆలోచనలు అందుకోలేకపోయింది. మేలు జరిగితేనే తమకు ఓటేయండి అని జగన్ రెడ్డి ఎన్ని కుయుక్తులు పన్నినా మరలా ఈ ప్రభుత్వం గెలిచే పరిస్థితి లేదు. ప్రజలు కూడా చంద్రబాబునాయుడు ఉన్నప్పుడు పరిస్థితి ఎలా ఉందో, ఇన్నేళ్లు జగన్ రెడ్డి పాలనలో ఎలాఉందో ఆలోచించుకోవాలి. తాను మరలా గెలవకపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయని జగన్ రెడ్డి చెప్పడం ముమ్మాటికీ ప్రజల్ని భయపెట్టడమే. ఉమ్మడి రాష్ట్రంలో సంక్షేమ పథకాలకు బీజం వేసింది, వాటిని పేదలకు సక్రమంగా అందించింది స్వర్గీయ నందమూరి తారకరామారావు. ఆయన చూపిన బాటలో చంద్రబాబునాయుడు రెట్టింపు సంక్షేమాన్ని ప్రజలకు అందించారు. 2024లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక గతంలో ఎన్నడూ చూడని అనేక గొప్ప పథకాల్ని ప్రజలకు అందిస్తారు. ప్రజలకు, రాష్ట్రానికి ఏమాత్రం ఉపయోగం లేని బడ్జెట్ ప్రవేశపెట్టడం ద్వారా జగన్ రెడ్డి ప్రభుత్వం మరోసారి ప్రజల్ని వంచించడానికే సిద్ధమైందని అశోక్ స్పష్టం చేశారు.

# యర్రగొండపాలెం తెలుగుదేశంలో వరుస చేరికలు

-వైసీపీని వీడి 150 కుటుంబాలు టీడీపీలో చేరిక
-టీడీపీ, జనసేన ప్రభంజనానికి ఫ్యాన్ రెక్కలు ముక్కలవటం ఖాయం
-గూడూరి ఎరిక్షన్ బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం): టీడీపీ జనసేన ప్రభంజనానికి వైసీపీ ఫ్యాన్ రెక్కలు ముక్కలవటం ఖాయమని, వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, యర్రగొండ పాలెం నియోజకవర్గంలో టీడీపీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని టీడీపీ ఇన్ చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. త్రిపురాంతకం మండలం గణపవరంలో 100 కుటుంబాలు, రాజుపాలెంలో 50 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ...... వైసీపీ పాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం సర్వనాశనమైంది. ఐదేళ్లలో నష్టపోని వర్గమంటూ లేదు, యువత, విద్యార్థి, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు జగన్ రెడ్డి అన్ని వర్గాలను వంచించారు. వైసీపీ అరాచక పాలన భరించలేక చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని నమ్మి వైసీపీ కార్యకర్తలు కూడా టీడీపీలో చేరుతున్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే వందలాది కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. ఇంకా ముందు రోజుల్లో భారీ చేరికలుంటాయి. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో టీడీపీని గెలవటం ఖాయం. నియోజకవర్గంలో గత టీడీపీ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప 5 ఏళ్ల వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యం. మరో మూడు నెలల్లో టీడీపీ జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. యర్రగొండపాలెం నియోజక వర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని ఎరిక్షన్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతకం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వచ్చేది తెలుగుదేశమే.. ధైర్యంగా ముందుకు కదలండి

**పాములరాయి, రాచానపల్లి, పాపంపేటలో వైసీపీ ఖాళీ - మాజీ మంత్రి పరిటాల సునీత**



అనంతపురం (చైతన్యరథం): వచ్చేది తెలుగుదేశం పార్టీనేనని అంతా ధైర్యంగా ముందుకు కదలాలని మాజీ మంత్రి పరిటాల సునీత కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతపురం రూరల్ మండల పరిధిలో వైసీపీకి గ్రామాలకు గ్రామాలే ఖాళీ అవుతున్నాయి. తాజాగా పాములరాయిలో నుంచి 65కుటుంబాల టీడీపీలో చేరడం జరిగింది. అలాగే రాచానపల్లి, పాపంపేటకు చెందిన 20కుటుంబాల వారు పార్టీలోకి చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో ఎంపిటిసి కే.లక్ష్మి, కే.విశ్వనాథ్, వైస్ సర్పంచ్ రజిని, వెంకటరమణ, స్టోర్ డీలర్ శ్రీనివాసులు, సింగల్ విండో మాజీ డైరెక్టర్ కె పెద్దన్నతోపాటు సుమారు 65కుటుంబాల వారం దరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. గతంలో టీడీపీ నుంచి వైసీపీకి వెళ్లి తప్పు చేశామని.. రాష్ట్రం కానీ రాప్తాడు నియోజకవర్గం కాని అభివృద్ధి జరగాలంటే అది ఒక్క తెలుగు దేశం పార్టీతోనే సాధ్యమని నాయకులన్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ పాములరాయి గ్రామం అంటే.. నాకు పుట్టినిల్లు లాంటిదని.. ఇక్కడి ప్రజలు తమ ఆడబిడ్డగా భావిస్తారన్నారు. ఈ గ్రామానికి ఏకష్టం వచ్చినా నాకు వచ్చినట్టేనని సునీత అన్నారు. గతంలో కూడా పరిటాల రవి పాములరాయి గ్రామస్థులకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడే వారని.. ఆయనకు చాలా ఇష్టమైన వ్యక్తులు ఈ గ్రామంలో ఉన్నారన్నారు. అప్పటి నుంచి తెలుగుదేశం పార్టీ వైపు ఉన్న వారు.. గత ఎన్నికల్లో కొందరి మాయ మాటలు నమ్మి వైసీపీ వైపు వెళ్లారని..కానీ ఇప్పటికైనా వాస్తవం తెలుసుకుని వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా మా ఇంటికి రావచ్చని.. చిన్న ఫోన్ కాల్ చేసినా తాను మీకు స్పందిస్తానని ఆమె స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో ఈ గ్రామం లో నాకు ఓట్లు తగ్గాయని.. ఈసారి డబుల్ మెజార్టీ ఇవ్వాలని పిలుపునిచ్చారు. మరోవైపు రాప్తాడులో నేను ఎమ్మెల్యే కాబోతున్నానని.. అలాగే ధర్మవరంలో శ్రీరామ్ ఎమ్మెల్యే అవుతాడని.. మీ ఏ కష్టం వచ్చినా మేము ఉన్నామన్నది మర్చిపోవద్దన్నారు.

**రాచానపల్లి, పాపంపేటలో వైసీపీకి షాక్.. టీడీపీలో కీలక నాయకులు**

రాచానపల్లి వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత తన క్యాంపు కార్యాలయంలో నాయకులందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో వచ్చిన ప్రతి ఒక్కరికీ తగిన ప్రధాన్యం ఉంటుందన్నారు. ఈ సంధర్భంగా మాజీ ఎంపిటిసి గువ్వల రమణారెడ్డి, గువ్వల ప్రతాప్ రెడ్డి, గువ్వల ప్రవీణ్ కుమార్ రెడ్డి, గువ్వల కృష్ణారెడ్డి, పాపంపేట పంచాయతీకి చెందిన ముత్యాల రెడ్డి, విజ యమ్మ, మధుసూదన్ రెడ్డి, దాసరి శ్రీనివాసులు, హనుమంత రెడ్డి, శంకర్ రెడ్డి, ప్రతాపరెడ్డి, జెసిబి శంకర్, వినోద్, మధు, పెద్దక్క, చిన్నక్క ఇలా 20 కుటుంబాలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాలలో మునిరత్నం, జింక సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ వేణుగోపాల్, శ్రీనివాసులు, రఘు, వెంకటేష్ రాముతో పాటు రాచానపల్లి, పాపంపేట, సోమలదొడ్డి పంచాయతీల ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

**- కాల్వా శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు**



రాయదుర్గం (చైతన్యరథం): ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి నియంత పాలనతో విసిగిపోయిన అనేకమంది వైసీపీ నాయకులు స్వచ్ఛందంగా తెలుగుదేశంపార్టీలో చేరుతున్నారని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన పట్టణంలోని 9వ వార్డులో పద్మశాలి వర్గానికి చెందిన ముఖ్యులను కలిశారు. ఆ వార్డులో రాయదుర్గం పట్టణ వైసీపీ అధ్యక్షుడు శివప్ప సోదరుడు అరవా శ్రీనివాసులుతో పాటు 40 కుటుంబాల వారికి పార్టీ కండువా వేసి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ... 9వ వార్డులో తెలుగుదేశం పార్టీ ఈసారి అత్యధిక మెజారిటీ సాధిస్తుందన్నారు. ఒక్కఛాన్స్ పేరుతో గద్దెనెక్కిన జగన్ నిత్యావసర సరుకుల ధరలను అమాంతం పెంచి, పేదల బతుకుల్ని ఛిద్రం చేస్తున్నాడని విమర్శించారు. వేసవి రాకముందే పట్టణంలో కరెంటు కోతలు ఎక్కువయ్యాయన్నారు. అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు సక్రమంగా అందడం లేదని పలువురు కాలవ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రం బాగుపడాలంటే, అభివృద్ధిలో ముందుండాలంటే మరలా చంద్రబాబు చల్లని పాలన రావాలని కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాయదుర్గంలో ఆగిపోయిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ తాను గెలిచాక పూర్తి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ళ పురుషోత్తం, మండల కన్వీనర్ యు. హనుమంత రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇనాయత్, కేపీ దొడ్డి నాగరాజు,బేకరి తిప్పేస్వామి, వై.వెంకటేశులు, ఏటూరి కుమార్,అన్నే బసవరాజు,ఖలందార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు మన బాధ్యత

**శ్రీకాళహస్తిలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్**




శ్రీకాళహస్తి (చైతన్యరథం): ఓటు హక్కు వినియోగం మన ప్రధాన బాధ్యత అని తెలుగుయువత నేతలు వ్యాఖ్యానించారు. బుధవారం శ్రీకాళహస్తిలోని ఎస్.వీ డిగ్రీ కళాశాలలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సీబీఎన్ అనే ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు ఏపీ వారియర్స్ పేరుతో ఏర్పాటు చేసిన శ్రీకాళహస్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు యువతీయువకులకు వారి మొదటి ఓటు యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఓటు వజ్రాయుధం లాంటిదని, ఓటు హక్కుని 18 సంవత్సరాలు పూర్తయిన ప్రతి ఒక్కరూ వినియోగించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుయువత తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు అక్కింతల కృష్ణ యాదవ్, తిరుపతి పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాల ఉష, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలాజీరెడ్డి, యువత రాష్ట్ర నాయకులు కే.వీ ప్రతాప్, మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు కృష్ణవేణి, కొబాకు లక్ష్మణ్, హేమంత్, యువత నాగరాజు రెడ్డి, ఐటీడీపి ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రొద్దుటూరు అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

**జీ.వీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ**

ప్రొద్దుటూరు (చైతన్యరథం): ప్రొద్దుటూరు అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జ్ జీ.వీ ప్రవీణ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రాబోయే ఎన్నికల్లో వైసీపీని మట్టికరిపింపించాలని ఒక్క ఛాన్స్ అంటూ రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని అన్నారు. పట్టణంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించిందని, ఫలితంగా ప్రజలు అనారోగ్యం భారీనపడుతున్నా పాలకులు కనీసం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. నియోజకవర్గంలో పలు సమస్యలు ప్రజల్ని పట్టిపీడిస్తున్నాయని, వీటన్నింటికి టీడీపీ అధికారంలోకి రావడమే సమాధానమన్నారు. ఈ కార్యక్రమంలో 41 వార్డ్ శూలం శివప్రసాద్, లక్ష్మీదేవి, 37 పొట్టి పాటి గంగాధర్, కౌన్సిలర్ భాగ్యమ్మ, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య, ద్వారకా నగర్ గంగా సుధాకర్ యాదవ్, భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవరం గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, ఆచార్ల కాలనీ మార్తల ప్రతాపరెడ్డి, చౌటపల్లి శివ నరసింహులు, ఆరో వార్డు కుల వెంకటేష్ హెూటల్ మధు, టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు పాలన రాష్ట్రానికి ఎంతో అవసరం

**కమలాపురంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ**



కమలాపురం (చైతన్యరథం): టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి వ్యాఖ్యానించారు. ఎంతో అనుభవమున్న చంద్రబాబు పాలన ఎంతో అవసరమని అన్నారు. బుధవారం కమలాపురం మండలం, చెన్నూరు పంచాయతీలో నిర్వహించిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీని వీడి పలువురు టీడీపీలో చేరారు. వారికి పుత్తానరసింహారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రతి ఇంటికి వివరించారు. రాష్ట్రాభివృద్ధి కోసమే జనసేన టీడీపీ కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాయని వచ్చే ఎన్నికల్లో టీడీపీ - జనసేన కూటమిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



**- ధర్మవరంలో టీడీపీ జెండా ఎగురవేస్తాం**
**- మ్యానిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం**
**- రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి**
**- భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**

ధర్మవరం (చైతన్యరథం): వచ్చే ఎన్నికల్లో ధర్మవరంలో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆయన ధర్మవరం మండలం, వెంకటతిమ్మాపురం పంచాయతీలోని వెంకటతిమ్మాపురం, మాలగుండ్లపల్లి మరియు దర్శనమల పంచాయతీలోని నడిమిగడ్డపల్లి, బలిజమడి తాండాలో పర్యటించారు. గ్రామాలకి వచ్చిన శ్రీరామ్ కు పార్టీ కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వెంకటతిమ్మాపురం గ్రామానికి చెందిన గోవిందు, నారాయణస్వామి ఇతర పది కుటుంబాల వారు తెలుగుదేశంపార్టీలోకి చేరారు. శ్రీరామ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్న నమ్మకంతో పార్టీలోకి వచ్చినట్టు వారు తెలిపారు. అనంతరం ఇంటింటికి వెళ్తూ ఆయన ఇటీవల టిడిపి ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ అందులో పథకాలను వివరించారు. ఏ ఇంట ఎంత మంది లబ్ధిదారులు ఉంటారు.. వారికి ఎంత మేర లబ్ధి జరుగుతుందన్నది వారికి తెలియజేశారు. అలాగే గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా రోడ్లు, తాగునీటి సమస్య మీద గ్రామస్థులు శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఏ మాత్రం చొరవ చూపడం లేదన్నారు. ఎక్కడ సమస్యలు ఉండవో.. అక్కడ ఎమ్మెల్యే పర్యటిస్తుంటారని ఎద్దేవా చేశారు. ఇప్పటికే అసెంబ్లీని కూడా ముట్టడించేందుకు సర్పంచులు వెనుకాడటం లేదంటే వారు ఎంత ఇబ్బందులు పడుతున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కచ్చితంగా గ్రామీణ ప్రాంతాలకు మొదటి ప్రాధాన్యం ఉంటుందని స్థానిక ప్రజాప్రతినిధులకే అన్ని హక్కులు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే భవిష్యత్తు ఉంటుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం కావాలంటే తెలుగుదేశం పార్టీ రావాలని శ్రీరామ్ అన్నారు. ప్రజల్లో కూడా అభిప్రాయం స్పష్టంగా కనిపిస్తోందని ఆయన అన్నారు.

# ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ని రద్దు చేయాలి



- సమాధులపై కూడా ఫోటోలు వేసుకుంటున్న జగన్ రెడ్డి
- మాజీ మంత్రి కొల్లు రవీంద్ర మండిపాటు


మచిలీపట్నం (చైతన్యరథం): ప్రజల హక్కులను హరించే ఏపీ భూ యాజమాన్య హక్కుల చట్టం తక్షణమే రీకాల్ చేయాలని మచిలీపట్నం జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమావేశంలో మాజీ మంత్రి పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నూతన చట్టం చీకటి చట్టంగా అభివర్ణించారు. సివిల్ కోర్టు యొక్క పరిధిని తగ్గిస్తూ ప్రజల భూమి యాజమాన్యాన్ని నిర్ణయించే హక్కు ప్రభుత్వంచే నియమించిన అధికారికి అప్పగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఆ ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రశ్నించాలంటే ప్రజలు హైకోర్టుకు వెళ్లాలనే నిబంధన ఆ చట్టంలో పెట్టడం వల్ల న్యాయం ప్రజలకు అందుబాటులో లేకుండా పోతుందని పేర్కొన్నారు. ఇప్పటికే 41ఎ నోటీసు ద్వారా క్రిమినల్ కేసులలో వృత్తిని కోల్పోయిన న్యాయవాదులు నూతనంగా ఏర్పాటు చేసిన ఏపీ టైటిలింగ్ యాక్ట్ జీ.వో.512/23 వలన సివిల్ కోర్టు పరిధి కూడా పూర్తిగా తగ్గిపోతుందని తెలియజేశారు. తద్వారా న్యాయ వ్యవస్థ యొక్క పవిత్రతను కోల్పోతామని )న్యాయ వ్యవస్థను దెబ్బతీసే విధంగా వైసీపీ ప్రభుత్వం ఈ విధమైన చీకటి చట్టాలు తీసుకురావడం అన్యాయమని పేర్కొన్నారు. తక్షణమే ఈ సమస్యను టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో దీనికి పరిష్కారం మార్గం చూపిస్తామని హామీ ఇచ్చారు.

# తెలుగు దేశం సభ్యులను సస్పెండ్ చేయడం దుర్మార్గం

- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్



అమరావతి (చైతన్యరథం): టీడీపీ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుండి సస్పెండ్ చేయడం దుర్మార్గమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ అన్నారు. అమరావతిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అసెంబ్లీలో టీడీపీ ఎమ్మెల్యేలు రాష్ట్రంలోని సమస్యలను ప్రశ్నించినందుకు వారిని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు అన్నారు. ఏపీలో రైతులు అప్పుల పాల య్యారని, రైతులను సీఎం జగన్ నమ్మించి మోసం చేశాడని ధ్వజ మెత్తారు. పకృతి విపత్తులు కారణంగా రైతులు నష్టపోయినా ప్రభు త్వం కనీసం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. రైతుల సమ స్యలపై వైసీపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, వచ్చే ఎన్నికల్లో ఓటమి ఖాయమని తెలిపోవపడవంతో వైసీపీ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని, చంద్రబాబు హయాంలో దళితులకు ఏలాంటి మేలు చేయలేదని మంత్రి నారాయణస్వామి విమర్శించడం తగదన్నారు. చంద్రబాబు దళితుల పక్షపాతిని... జగన్ దళిత ద్రోహి అనే విషయాన్ని రాష్ట్ర ప్రజలు గ్రహించారని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 27 దళిత సంక్షేమ పథకాలను రద్దు చేశారని వీటిపై ప్రశ్నించే దమ్ము నారాయణస్వామికి ఉందా? అని పాతర్ల రమేష్ సవాల్ చేశారు. ఒక్కఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడని మండిపడ్డారు.



వైసీపీని వీడి - టీడీపీలోకి చేరిన 150 కుటుంబాలు దుమ్ములపేట నందు నిర్వహించిన జయహో బీ.సీ కార్యక్రమంలో పార్టీ కండువా వేసి కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆహ్వానించారు.

# మత రాజకీయాలు చేస్తున్న జగన్‌రెడ్డి

- క్రిస్టియన్ సమాజాన్ని మోసం చేసే కుట్రకు తెర
- మండిపడ్డ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గుడిమెట్ల దయారత్నం




**గుంటూరు (చైతన్యరథం):** క్రిస్టియన్ సమాజాన్ని మోసం చేసే కుట్రకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తెర తీశారని టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గుడిమెట్ల దయారత్నం మండిపడ్డారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రాంతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడమే కాకుండా మత రాజకీయాలును ప్రోత్సహిస్తోందన్నారు. బుధవారం గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నాడు జగన్ రెడ్డి జైలులో ఉన్న సమయంలో తల్లి, చెల్లి బైబిల్ చేతపట్టుకొని ఊరురా ప్రచారం చేశారని, అలాంటి వారే జగన్ స్వభావాన్ని తెలిసి అతనికి దూరంగా ఉంటుంటే... జగన్ మేనత్త విమలారెడ్డి మాత్రం జగన్ తరుపున వకాల్తా పుచ్చుకుని మరీ ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గెలుపు కోసం అర్రులు చాచుతున్న జగన్‌రెడ్డి మతాన్ని సైతం అడ్డుపెట్టుకుని క్రిస్టియన్ సమాజాన్ని మోసం చేసేందుకు సిద్ధమైయ్యారని అన్నారు.

**జగన్ అబద్ధపు ప్రచారాన్ని క్రైస్తవులు నమ్మే పరిస్థితి లేదు : బుల్లెడ్డు సుశీలరావు**

నాడు టీడీపీ అధికారంలో క్రిస్టియన్ల అభివృద్ధి కోసం ఇచ్చిన సంక్షేమాలు, క్రిస్మస్ కానుకలకు గండి కొట్టిన జగన్... నేడు పాస్టర్లను డబ్బుతో ప్రలోభ పెడుతున్నారని రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బొల్లెద్దు సుశీలరావు అన్నారు. బైబిల్ బోధనలు, ప్రార్థనలు జరగాల్సిన చర్చిలు, మందిరాలలో ప్రచారాలు చేయించడం దుర్మార్గమని అన్నారు. క్రిస్టియన్ ఇవాంజికల్ ఎడ్యుకేషనల్ ఫెలోషిప్ ఆఫ్ ఇండియా ( సీఈఈఎఫ్ఐ)కి ప్రెసిడెంట్ గా ఉంటూ, తెలుగు రాష్ట్రాల్లో బైబిల్ కాలేజీల్లో వాలంటరీ టీచర్‌గా పని చేస్తున్న విమలారెడ్డి వాస్తవాలని దాచిపెట్టి చేస్తున్న అబద్ధపు ప్రచారాలను దేవుడు క్షమించడని అన్నారు. తెలుగుదేశం పార్టీ క్రైస్తవుల అభ్యున్నతి కోసం అండగా ఉందన్న విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ గమనించాలని, చిత్తశుద్ధి ఉంటే జగన్‌రెడ్డి క్రైస్తవ్యాన్ని ఏం ఉద్ధరించారో ఏ ఒక్క వైసీపీ నాయకుడైనా బహిరంగంగా చెప్పగలరా అని సవాల్ విసిరారు. అబద్ధపు ప్రచారాలను అవాస్తవాలను క్రైస్తవులు నమ్మే పరిస్థితిలో లేరని జగన్ రెడ్డి అసమర్థత రాష్ట్ర ప్రజలందరు గమనించారని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బత్తుల భాస్కర్, గుంటూరు జిల్లా కార్యదర్శి మేళం సైదయ్య, గుంటూరు జిల్లా కార్యదర్శి పాటిబండ్ల బలరాం, స్టేట్ మైనారిటీ అధికార ప్రతినిధి కే.ఎమ్.ఈ హుస్సేన్, రాష్ట్ర టీఎన్టీయూసీ అధికార ప్రతినిధి పుల్ల సుందరం బాబు, గుంటూరు జిల్లా టీఎన్టీయూసీ అధికారప్రతినిధి కంచర్ల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# పోటెత్తిన పల్లెబాట

- పల్లెల బాగుకు మేము సైతం అంటూ నడిచిన జనం
- వర్ల కుమార్ రాజా చేపట్టిన 'పల్లెబాట'మూడో రోజు గ్రాండ్ సక్సెస్



పామర్రు (చైతన్యరథం): ఇది నా గ్రామం. దాన్ని బాగు చేసుకోవడానికి తోడుంటా. పలుగు పట్టి, మట్టి తవ్వి బాగు చేసుకుంటానంటూ వర్ల కుమార్ రాజా చేపట్టిన 'పల్లెబాట' కార్యక్రమానికి జనం పోటెత్తారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో దెబ్బతిన్న గ్రామాభివృద్ధిని కష్టబడి తిరిగి సాధించుకుందామని పామర్రు టీడీపీ ఇంచార్జి వర్ల కుమార్ రాజా పిలుపునిచ్చారు. కురుమద్దాలి, బలిపర్రు, పెదమద్దాలి, చాట్లవానిపురం గ్రామాలలో వేలాదిగా తరలి వచ్చిన గ్రామ ప్రజలతో కలిసి 'పల్లెబాట' నిర్వహించారు. మన గ్రామాల అభివృద్ధి, సంరక్షణ కోసం ప్రతి ఒక్క పౌరుడూ నడుం బిగించి ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో గ్రామాలను నిర్లక్ష్యం చేశారు. పంచాయతీలకు కేంద్రం ఇచ్చిన రూ.12 వేల కోట్లను దారి మళ్లించారు. ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా అన్నట్లు ముఖ్య మంత్రి పంచాయతీల నిధులు బొక్కేస్తుంటే.. స్థానిక ఎమ్మెల్యే కైలే అనిల్ ఊర చెరువు ఊదేశాడు. మట్టి, ఇసుక బొక్కేశాడు. ఖాళా కనిపించే ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తుల్ని కబ్జా చేశాడు. గ్రామాభివృద్ధిని గాలికొదిలి తన ఆస్తులు పెంచుకున్నాడు. ఇలాంటి పాలన నుండి, ఇలాంటి దుర్మార్గాల నుండి మరో వంద రోజుల్లో నియోజకవర్గానికి విముక్తి కలుగుతుంది. అప్పుడు మనమంతా ఏకమై మన గ్రామాల్ని బాగు చేసుకుందాం. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని వర్ల కుమార్ రాజా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి, అమరావతి జేఏసీ దళిత నాయకులు పులిచిన్న, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, పార్లమెంటు నాయకులు, నియోజకవర్గ నాయకులు, మండల అధ్యక్ష కార్యదర్శులు, గ్రామ అధ్యక్ష కార్యదర్శులు, తెలుగుయువత, తెలుగు మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగం మన ప్రాథమిక హక్కు




- మై ఫస్ట్ ఓటు టూ సిబిఎన్ కార్యక్రమంలో తెలుగుయువత నేతల వెల్లడి

**గుంటూరు (చైతన్యరథం):** మొదటిసారి ఓటు హక్కు వినియోగించుకునే యువత తమ విలువైన ఓటును రాష్ట్ర దశ,దిశా మార్చేందుకు ఉపయోగించుకోవాలని గుంటూరుజిల్లా తెలుగుయువతనేత రావిపాటి సాయికృష్ణ వ్యాఖ్యానించారు. బుధవారం పార్టీ ఆదేశాల మేరకు "మై ఫస్ట్ ఓట్ టూ సిబిఎన్" పేరుతో నూతనంగా ఓట్లు పొందిన యువతకు రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడి అవశ్యకతను వివరిస్తూ టీడీపీకి ఎందుకు ఓటువేయాలనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే "మై ఫస్ట్ ఓట్ టూ సిబిఎన్" కార్యక్రమాన్ని బుధవారం గుంటూరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారి ఓటు పొందిన యువతీ యువకులు వినియోగించుకోబోయే తొలిఓటు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి తోడ్పాటు అందించాలని అన్నారు. వినాశనానికి ఓటు వేయకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. టీడీపీ హయాంలో సాధించిన సంక్షేమ, పారిశ్రామికాభివృద్ధి, ఉద్యోగ ఉపాధి కల్పన గడిచిన 56 నెలలుగా వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించే పోస్టర్లను ఆవిష్కరించడం జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని, బోగస్ ఓట్లతో దొడ్డిదారిన అధికారంలోకి వద్దామనుకుంటున్న వైసీపీకి యువ ఓటర్లు తగిన బుద్ధి చెప్పాలని రాష్ట్ర తెలుగుయువత అధికార ప్రతినిధి పోపూరి నరేంద్ర కోరారు.

జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చేశారని 2021 లో దేశవ్యాప్తంగా 7.50 లక్షల కిలోల గంజాయి పట్టుబడితే అందులో రెండు లక్షల కిలోలు ఒక్క మన రాష్ట్రం నుండే దొరకడం సిగ్గుచేటు అని రాష్ట్ర తెలుగు విద్యార్థి ఉపాధ్యక్షులు రాయపాటి అమృత్ రావు, తెలుగు విద్యార్థి అధ్యక్షులు కంచర్ల ధర్మ తేజ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుమహిళా నాయకురాలు ఎపి వారియర్ తులసి మౌళిక మాట్లాడుతూ ఓటు వేయటం మన అందరి హక్కు, సరైన సమయంలో మన హక్కు మనం వినియోగించుకోవడం వల్ల మాత్రమే మన భవిష్యత్తు మనం సరిదిద్దుకోగలం అని తెలుగు మహిళా నాయకురాలు తులసి మౌళిక వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు, పశ్చిమ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి షేక్ ఇమ్రాన్,తెలుగుయువత నాయకులు శొంఠినేని అనిల్ ,శేషాద్రి సాంబశివరావు, గాలి ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మస్తుతి పరనిందలా ఏపీ బడ్జెట్

- అప్పులు చేసి డబ్బులు పంచితే పేదరిక నిర్మూలన జరిగినట్లా?
- విభజన సమస్యలు పరిష్కరించామని చెప్పుకోవడం సిగ్గుచేటు
- రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు (చైతన్యరథం):** జగన్ సర్కార్ ఉభయసభల్లో చేసిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రసంగం ఆత్మస్తుతి పరనిందలా సాగిందని, వైసీపీ ప్రభుత్వంలో ఏ బడ్జెట్ చూసినా ఏమున్నది గర్వకారణం.. అవాస్తవాలు, అంకెల గారడీ.. అభూత కల్పనల మేకవింపు తప్ప అంటూ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.4.25 లక్షల కోట్ల నగదు బదిలీతో పేదరికం తొలగించామని ఆర్థికమంత్రి ప్రకటించడం వింతగా ఉందన్నారు. అప్పులు చేసి డబ్బులు పంచితే, అది పేదరిక నిర్మూలన ఎలా అవుతుంది? అని నిలదీశారు. రాష్ట్రం రూ.12 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోతే... బడ్జెట్‌లో అప్పులు తమ హయాంలోనే తక్కువ చేసినట్లు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులకు 1వ తేదీన జీతాలు ఇచ్చే పరిస్థితి ఉందా? ఆదాయ, వ్యయాలకు పొంతన ఉందా? అని ధ్వజమెత్తారు. విభజన సమస్యలు పరిష్కరించామని చెబుతున్న ఆర్థిక మంత్రి... ప్రత్యేకహోదా, రైల్వేజోన్ భూ కేటాయింపులు, పోలవరంకు నిధులు, కడప స్టీల్ ప్లాంట్, ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ వంటివి సాధించినట్లు ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు. ఈ మేరకు బుధవారం సాయంత్రం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... "ఆర్థికమంత్రి, నీలి మీడియా, జగన్‌రెడ్డి చెబుతున్నట్లు రాష్ట్రంలో పేదరికం తగ్గితే ఐదేళ్లలో ఉపాధి లేక 21 వేల మంది యువకులు, 4వేల మంది రైతులు, రైతు కూలీలు, 200 మంది భవన నిర్మాణ కార్మికులు ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారు? ప్రతి ఇంటిపై రూ.2 లక్షల పేదల సంపదను మద్యం పేరుతో దోచుకున్నది నిజం కాదా?. నిత్యవసర వస్తువుల ధరలు



పెరగడంతో ప్రతీ ఇంటిపై రూ.3 లక్షల భారం పడింది. ద్రవ్యోల్బణం పెరిగింది... జీతాలు తగ్గాయి... ఫిట్‌మెంట్ 43 శాతం నుంచి 17 శాతంకు తగ్గింది. కార్మికుల నిజవేతనాలు తగ్గిపోయాయి... మోటార్ సైకిళ్ల కొనుగోళ్లు పడి పోయాయి. వైసీపీ పాలనలో కోటి 19 లక్షల ఎకరాల నుంచి 88 లక్షల ఎకరాలకు సాగుభూమి తగ్గింది. ఇదంతా పేదరికం పెరిగిందనేందుకు ప్రత్యక్ష ఉదాహరణలు. జగన్ ప్రభుత్వం రికార్డుల్లో మాత్రమే పేదరికం తగ్గింది కానీ వాస్తవం అందుకు విరుద్ధం." అంటూ మోహనకృష్ణ ప్రభుత్వాన్ని తూర్పారబట్టారు.

నవరత్నాలు గొప్పగా చెప్పారు... కానీ లబ్ధిదారుల్లో కోత, వారికి ఇచ్చే లబ్ధిలో కోత విధించిన విషయాన్ని ఎందుకు ప్రస్తవించలేదు? పెట్టుబడులు భారీగా తెచ్చామని గొప్పలు చెబుతున్నారు... నిజానికి కొత్త కంపెనీ ఒక్కటి కూడా రాకపోగా, గతంలో వచ్చిన కంపెనీలు సైతం వైసీపీ నేతల ఒత్తిళ్ల తట్టుకోలేక ఇతర రాష్ట్రాలకు తరలిపోయాయి. జగన్‌రెడ్డి గొప్పగా చెప్పుకునే నాడు-నేడు పథకం ఎక్కడా పూర్తిగా అమలుకాలేదు. చిన్నారులకు పురుగులు పట్టిన చిక్కీలు, పాముకళేబరాలున్న ఖర్జూరాలు, కుళ్లిన కోడిగుడ్లు పెట్టడమేనా జగనన్న గోరుముద్దలు అంటే? సంపన్న ఆంధ్ర అని బీరాలు పలుకుతున్న మంత్రి బుగ్గన వాస్తవాలు దాచి గొప్పలు చెప్పకోవడం మానుకోవాలని మన్నవ మోహనకృష్ణ హితవు పలికారు.

## వైసీపీకి చరమగీతం పాడి టీడీపీ,జనసేనలను బలపర్చాలి

- గండ్లూరులో ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ



**సత్తెనపల్లి (చైతన్యరథం):** బ్రిటీష్ పాలనలాంటి వైసీపీ పరిపాలనకు "చరమగీతం" పాడి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కూటమని బలపర్చాలని మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ముందుగా మహిళలు హారతులతో ఘన స్వాగతంపలికారు చర్చిలో ప్రార్థన చేసి కన్నా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు గ్యారంటీ పథకాల ను వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరి పై నిప్పులు చేరిగిన మాజీ మంత్రికన్నా... నా 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ప్రభుత్వ పాఠశాలకు ప్రభుత్వాసుపత్రులకు పార్టీ రంగులు వేసుకునే ముఖ్యమంత్రిని ఇతనినే చూస్తున్నానని ప్రజలు నొక్కే బటన్ తో ఇక జైలుకు వెళ్తాడని మెగా డీఎస్సీ పేరుతో దగా చేస్తున్నాడని ఈ సైకో జగన్ కు ఉత్తరాంధ్రను ఎలాంటి అభివృద్ధి లేకుండా చేశాడని, జనం తిరుగుబాటు తుఫానులో వైసీపీ కొట్టుకు పోతుందని, ఇంతవరకు ఏ ప్రభుత్వంలో ఇసుకను అమ్ముకున్న ముఖ్యమంత్రిని చూడలేదని ఇసుకను బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటూ పేద ప్రజలకు ఇసుకను అందకుండా చేసిన దుర్మార్గుడని అలాగే కరెంటు బిల్లులు 9సార్లు పెంచిన ఘనుడిగా చరిత్రలో నిలిచి పోతాడని బస్ చార్జీలు బాదుడే బాదుడని తెలియజేశారు. మన మందరం కలిసి ఈ బ్రిటిష్ పాలనలాంటి వైసీపీ పరిపాలనకు "చరమగీతం" పాడి తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కూటమని బలపర్చాలని తెలియజేశారు.

## బీసీల సత్తా చాటుదాం... పెత్తందారి జగన్‌ను తరిమికొడదాం



- జయహో బీసీ కార్యక్రమంలో పిలుపునిచ్చిన మాజీమంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం (చైతన్యరథం):** వచ్చే ఎన్నికల్లో బీసీలంతా ఏకతాటిపైకి వచ్చి పెత్తందారి జగన్ ను ఈ రాష్ట్రం నుంచి తరిమి కొడదామని, వైసీపీ ప్రభుత్వానికి ఇక 60 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర వ్యాఖ్యానించారు. బుధ వారం మచిలీపట్నం నియోజకవర్గంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ... బీసీలు గొంతు ఎత్తుతుంటే తాడేపల్లిలో జగన్‌కి దడ పడుతుందన్నారు. భయం మా బీసీల బయోడేటాలోనే లేదన్న విషయాన్ని జగన్ గుర్తించాలన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీలకు జరిగిన అన్యాయాలను జయహో బీసీ కార్యక్రమం ద్వారా వివరిస్తూ వారిలో చైతన్యం కల్పిస్తు న్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 962 జయహో బీసీ సభలు నిర్వహించాలని ప్రణాళికగా పెట్టుకున్నామని ఇప్పటికే 800కిపైగా సమావేశాలు పూర్తి చేశామన్నారు. బీసీల వర్గాలకు ఎన్టీఆర్, చంద్రబాబు విశేషమైన కృషి చేశారని, కానీ జగన్ మాత్రం ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ వర్గాలను నట్టేట ముంచారని మండిపడ్డారు. 2024లో టీడీపీ - జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని, బీసీ రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామన్నారు. వందలాది బీసీలను పొట్టన పెట్టుకున్న రాక్షసుడు జగన్మోహన్ రెడ్డి అని... వైసీపీ నుంచి పోటీ చేసే అభ్యర్థులకు వచ్చే ఎన్నికల్లో డిపాజిట్లు రాకుండా చూడాలన్నారు.

## వైసీపీ అరాచకాలకు ముగింపు పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

- నగరంలో అనాలోచిత పనులు... ఇబ్బందుల్లో ప్రజలు
- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం (చైతన్యరథం) :** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకువచ్చి అధికార వైసీపీ ప్రభుత్వ అరాచకాలకు ముగింపు పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు స్థానిక 7వ డివిజన్లో మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కోరుమిల్లి విజయశేఖర్, మహిళ నాయకురాలు సయ్యద్ అప్సరి ఆధ్వర్యంలో, టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా పర్యవేక్షణలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను పంపిణీ చేసి జగన్ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్ పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని విమర్శించారు. జగన్ ప్రభుత్వం ఎన్నో అడ్డంకులు సృష్టించినా తమ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగిందన్నారు. 253 రోజుల పాటు సాగిన ఈ యాత్రతో టీడీపీ కేడర్లో కొత్త ఉత్సాహం నెలకొందన్నారు. జగన్ నిరంకుశ పాలన వల్ల పడుతున్న



ఇబ్బందులను యువగళం పాదయాత్రలో లోకేష్ ప్రజల ద్వారా వింటూ ముందుకు సాగారని, ప్రతి సమస్యను గుర్తించి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ సమస్యలను ఎలా పరిష్కరిస్తామనేది లోకేష్ ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. 2024 ఎన్నికల్లో జగన్‌ను అధికారం నుంచి దించేసి ప్రజలే అసలైన తీర్పు ఇస్తారన్నారు.

నగరంలో ఎంపీ భరత్ రామ్ చేపడుతున్న అనాలోచిత పనుల కారణంగా ప్రజాధనం దుర్వినియోగం కావడంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నార న్నారు. రాళ్లు అంటించడం రంగులు వేయడమే అభివృద్ధి అనుకోవడం అవివేకం అన్నారు. మనం చేసే అభివృద్ధి పనులు కలకాలం ఉంటూ ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు, పార్లమెంట్ నాయకులు, నగర కమిటీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వివిధ కమిటీల సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మెగామోసం చేసిన జగన్మోహన్ రెడ్డి

- ఇంటింటి ప్రచారంలో ఇంటూరి నాగేశ్వరరావు

**కందుకూరు (చైతన్యరథం):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు తీవ్రస్థాయిలో విరుచుపడ్డారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న వేళ, డీఎస్సీ పేరుతో నిరుద్యోగులను మరోసారి వంచించడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కందుకూరు పట్టణంలోని 4వ వార్డు సాయిబాబా గుడి ప్రాంతంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా, ఇంటూరి నాగేశ్వరరావు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉదయం సాయంత్రం రెండు పూటలా, ఇంటింటికి తిరుగుతూ పార్టీ మినీ మేనిఫెస్టోను అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోను నాగేశ్వరరావుకు ఘన స్వాగతం లభించింది.

నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చాక ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ తో పాటు మెగా డీఎస్సీ నిర్వహిస్తానని ఎన్నికలకు ముందు జగన్ చెప్పిన మాటలను గుర్తు చేశారు. మొదట 23 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తానని చెప్పిన ఆయన, నాలుగున్నర సంవత్సరాలుగా పట్టించుకోకుండా ఇప్పుడు నిద్రలేచారని విమర్శించారు. మధ్యలో ఒకసారి 18 వేల పోస్టులు అని చెప్పి, మరోసారి 8 వేలు పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయని మాట మార్చి, ఇప్పుడు 6,100 పోస్టులతో నోటిఫికేషన్ విడుదల చేశారని చెప్పారు. ఇదేనా మీరు గొప్పగా చెప్పిన మెగా డీఎస్సీ అని నాగేశ్వరరావు ప్రశ్నించారు. నాలుగున్నరేళ్ళు నిరుద్యోగులను, యువతను గాలికి వదిలేసి... ఇప్పుడు ఓట్ల కోసం వెళితే యువత నిలదీస్తారన్న భయంతో హడావుడిగా 6 వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని నాగేశ్వరరావు విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలోని నిరుద్యోగులు జగన్ కు నిద్రమత్తు వదిలించడం ఖాయమన్నారు.



# శరద్ పవార్‌కు అగ్ని పరీక్ష

- పార్టీ పునఃనిర్మాణంపై దృష్టి
- ఎన్సీపీ శరత్‌చంద్ర పవార్‌గా పార్టీ పేరు

**ముంబయి:** నాలుగు దశాబ్దాలుగా భారత రాజకీయ రంగంలో కీలక పాత్ర పోషించిన శరద్ పవార్ 80 ఏళ్ల వయస్సు పైబడిన ప్రస్తుత తరుణంలో అగ్ని పరీక్షను ఎదుర్కొంటున్నారు. తన బంధువు అజిత్ పవార్ తిరుగుబాటు చేసి పార్టీ పేరును, సింబల్‌ను కూడా లాగేసుకున్న తరుణంలో తిరిగి పార్టీని నిర్మించుకోవడం ఈ వెటరన్ లీడర్‌కు పెను సవాల్ గా మారింది. కొద్ది నెలల్లో మహారాష్ట్రలో లోక్‌సభ, శాసనసభకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ పేరును, సింబల్‌ను ఆయన కోల్పోవడం పెద్ద ఎదురుదెబ్బగానే విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే తిరిగి పుంజుకోవడం కోసం శరద్ పవార్ వర్గం గట్టిపోరాటమే చేయబోతోంది.

**పార్టీకి కొత్త పేరు**

వెనువెంటనే రాజ్యసభ ఎన్నికలు ఉన్న నేపథ్యంలో బుధవారం రోజే పార్టీ పేరును, సింబల్‌ను సూచించాలని ఎన్నికల సంఘం శరద్‌పవార్ వర్గాన్ని కోరింది. అయితే ఎన్నికల సంఘం నిర్ణయం ఎటూ తమకు వ్యతిరేకంగానే ఉంటుందని, శివసేన అధినేత ఉద్దవ్ ఠాక్రే మాదిరి తమకు జరుగుతుందని ముందుగానే అంచనా వేసిన శరద్ పవార్ అప్పటికే పార్టీ పేరు, సింబల్‌పైన చర్చించి ఒక నిర్ణయానికి వచ్చారు. చివరకు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ శరత్‌చంద్రపవార్ పేరును ఎంపిక చేసి ఎన్నికల సంఘానికి పంపించగా అందుకు ఆమోదం లభించింది. గుర్తుకు సంబంధించి కళ్లద్దాలు, ఉదయించే సూర్యుడు, మర్రిచెట్టులలో ఒకదాన్ని ఎంచుకోవాలని చర్చించారు. అయితే సింబల్ కేటాయింపుపై ఎన్నికల సంఘం ఏ నిర్ణయమూ తీసుకోలేదు. శరద్ పవార్ అనుచరుడు, మాజీ మంత్రి జితేంద్ర అవధ్ మాట్లాడుతూ తమ నేత ఫినిక్స్ పక్షి మాదిరి తిరిగి పుంజుకుంటారని చెప్పారు. ఎంతో అనుభవం గల తమ నేత శరద్ పవారే తమ పార్టీ అని, ఆయనే తమ సింబల్ అని, ఆయన పార్టీని పూర్తిగా పునఃనిర్మిస్తారని, ఆయన వెంట చాలా మంది ఉన్నారని చెప్పారు. ఎన్నికలకు కొద్ది నెలలే సమయమున్న నేపథ్యంలో పార్టీ యొక్క కొత్త పేరును, సింబల్‌ను ప్రజల్లో పాపులర్ చేయడం పెద్ద సవాల్‌గా ఉండనుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గడియారం గుర్తునే శరద్ పవార్ సింబల్‌గా ప్రజలు గుర్తిస్తున్నారు. ఈ సవాల్‌ను అధిగమించడం అంత సులువేమీ కాదు.

**సుప్రీంకోర్టుకు**

ఎన్నికల సంఘం రూలింగ్ మీద శరద్‌పవార్ సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నారు. మంగళవారం ఎన్నికల సంఘం నిర్ణయం వెలువడిన వెంటనే శరద్ పవార్ కూతురు, ఎంపీ అయిన సుప్రియా సూలే మాట్లాడుతూ ఉద్ధవ్ ఠాక్రేకు ఏం జరిగిందో అదే తమకు జరిగిందని, ఇదేం కొత్త నిర్ణయం కాదని, పేర్లు మారాయి అంతేనని అన్నారు. తాము సుప్రీంకోర్టుకు ఖచ్చితంగా వెళ్తామని చెప్పారు. పత్రాలన్నీ తమకే అనుకూలంగా ఉన్నాయని, పార్టీ వ్యవస్థాపక సభ్యులు, వ్యవస్థాపక అధ్యక్షుడు శరద్ పవారేనని, అయితే ప్రస్తుతం వాతావరణం వేరుగా ఉందని, ఈ సంఘటనల వెనుకాల ఒక అదృశ్యశక్తి పని చేస్తోందని ఆమె అన్నారు. పార్టీ పేరు, సింబల్ ముఖ్యం కాదని, నేతల పనితీరు, వారి వైఖరి కీలకమని శరద్‌పవార్ పేర్కొన్నారు. అయితే ఎన్నికల ముందు సింబల్‌ను కోల్పోడం అనేది పెద్ద సవాల్‌గా మారనుంది, దీన్ని అపార అనుభవం గల శరద్ పవార్ ఎలా ఎదుర్కొంటాడనేది ఎదురుచూడాల్సి ఉంది. కాగా సుప్రీంకోర్టులో కేసు దీర్ఘకాలం నడిస్తే ఎన్నికల ముందు శరద్ పవార్‌కు ఎటువంటి ఉపశమనం దొరికే అవకాశం లేదు. శరద్ పవార్ అనచరుడు జయంత్ పాటిల్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రూలింగ్ సుప్రీంకోర్ట్ తీర్పునకు భిన్నంగా ఉందని, ఒక వేళ అత్యధిక మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినప్పటికీ పార్టీ పేరు, సింబల్ వారికి దక్కాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్ట్ స్పష్టంగా చెప్పిందని ఆయన అన్నారు.



**కూటమిలో తగ్గనున్న ప్రాధాన్యత**

శరద్ పవార్ ఇప్పటికీ ఇండియా కూటమిలోనే భాగస్వామిగా ఉన్నారు. మహారాష్ట్రలో ఇండియా కూటమిలో ఉద్దవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన, కాంగ్రెస్ కూడా ఉన్నాయి. గతంలో ఈ మూడు పార్టీలు కలిసి మహారాష్ట్రలో కొంత కాలం ప్రభుత్వాన్ని నడిపాయి. అయితే ఇప్పుడు పార్టీ పేరు, సింబల్‌ను కోల్పోయిన తరుణంలో కూటమిలో శరద్ పవార్ పార్టీకి ప్రాధాన్యత తగ్గే అవకాశముంది. ముఖ్యంగా సీట్ల పంపకంలో ఆయన పార్టీకి బేరమాడే శక్తి తగ్గిపోవచ్చు. అయితే ఆయన అనుచరులు మాత్రం దీన్ని అంగీకరించడం లేదు. రాష్ట్రంలోని పార్టీ శాఖలన్నీ దాదాపు శరద్ పవార్ వైపేనే ఉన్నాయని, కూటమిలో కూడా తమ పార్టీకి ప్రాధాన్యత తగ్గే అవకాశం లేదని అంటున్నారు. ఏది ఏమైనా ప్రస్తుత పరిస్థితి రాజకీయ కురువృద్ధుడు శరద్ పవార్‌కు అగ్ని పరీక్షే..!

## రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కనీసం 40 సీట్లయినా రావాలి : ప్రధాని మోదీ



**ఢిల్లీ:** రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 40 సీట్లు కూడా రావని పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారని, కానీ వారికి కనీసం 40 సీట్లయినా రావాలని తాను ప్రార్థిస్తున్నానంటూ ప్రధాని నరేంద్ర మోదీ ఎద్దేవా చేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే చర్చలో భాగంగా బుధవారం ప్రధాని మోదీ రాజ్యసభలో మాట్లాడారు. దేశాన్ని విభజించేందుకు కాంగ్రెస్ పార్టీ అవాస్తవ కథనాలను సృష్టిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ దుయ్యబట్టారు. కాంగ్రెస్‌వి కాలం చెల్లిన సిద్ధాంతాలని ఎద్దేవా చేశారు. "రాష్ట్రపతి ప్రసంగంపై కొందరు అభిప్రాయాలు చెప్పారు. మరికొందరు విమర్శించారు. గతంలో నా ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. వారు నా మాటలు వినేందుకు సిద్ధంగా లేరని తెలుసు. విపక్షాల దుస్థితికి కాంగ్రెస్సే జవాబుదారీ. ఆ పార్టీవన్నీ పనికిరాని ఆలోచనలు. ఉత్తరం, దక్షిణం పేరుతో దేశాన్ని విడదీయాలని చూస్తున్నారు. 'మన దేశ భూభాగాల్లో చాలా వరకు కాంగ్రెస్ శత్రువులకు అప్పగించింది. మన సైన్యం ఆధునికీకరణను నిలిపివేసింది. అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది. ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టింది. అలాంటి కాంగ్రెస్ జాతీయ భద్రత గురించి మాకు పాఠాలు చెబుతోంది" అని ప్రధాని మండిపడ్డారు. "కాంగ్రెస్‌లో వారి నాయకులు, విధానాలకే ఎలాంటి గ్యారంటీ లేదు. అలాంటి వారు మోదీ గ్యారంటీలను ప్రశ్నిస్తున్నారు. దళితులు, ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల వారికి కాంగ్రెస్ వ్యతిరేకంగా పనిచేసింది. మాజీ ప్రధాని నెహ్రూను వారు గుడ్డిగా అనుసరిస్తున్నారు. రిజర్వేషన్లను ఆయన గట్టిగా వ్యతిరేకించారు. మా హయాంలో ఎస్సీ ఎస్టీలకు అన్ని పదవుల్లో విశేష ప్రాధాన్యం ఇచ్చాం. తొలిసారి ఆదివాసీ బిడ్డను రాష్ట్రపతిని చేసింది ఎన్డీయే ప్రభుత్వం. కాంగ్రెస్ పాలకులు వారి కుటుంబీకులకు మాత్రమే అత్యున్నత పురస్కారాలను అందించారు. 1990లో కేంద్రంలో మా మద్దతుతో ఉన్న ప్రభుత్వం రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను 'భారతరత్న'తో సత్కరించింది" అని మోదీ గుర్తుచేశారు. ఈ సందర్భంగా రాజ్యసభలో ఇటీవల ఖర్గే చేసిన ప్రసంగాన్ని కూడా ప్రస్తావించారు. "వచ్చే ఎన్నికల్లో మాకు 400 సీట్ల మెజార్టీ వస్తుందని ఖర్గే అంచనా వేశారు. అది మాకు ఆశీర్వాదంగా భావిస్తున్నా. కచ్చితంగా ఆయన అంచనా నిజమవుతుంది. ఆరోజు ఆయన సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఆయనకు అంత స్వేచ్ఛ ఎలా లభించిందని నేను ఆశ్చర్యపోయా. బహుశా వారి స్పెషల్ కమాండర్లు ఇద్దరు (కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్‌ను ఉద్దేశిస్తూ) ఆ రోజు సభకు రాలేదేమో" అని వ్యంగ్యాస్త్రాలు గుప్పించారు. అటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని విమర్శల వర్షం కురిపించారు. "కాంగ్రెస్ పార్టీ పదే పదే ఒకే ఉత్పత్తి (రాహుల్‌ను ఉద్దేశిస్తూ)ని ఆవిష్కరించాలని ప్రయత్నిస్తోంది. అందుకే వారి దుకాణం మూతబడుతోంది. వారు తమ యువరాజును స్టార్టప్‌గా తీసుకురావాలని భావిస్తున్నారు. కానీ, ఆయన కనీసం దేన్నీ స్టార్ట్ చేయడు" అని ప్రధాని మోదీ ఎద్దేవా చేశారు.

## యూనిఫాం సివిల్ కోడ్ బిల్లుకు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం



**దేహ్రాదూన్:** వివాహం, విడాకులు, వారసత్వం వంటి విషయాల్లో అందరికీ ఒకేతరహా నిబంధనల కోసం ఉద్దేశించిన ఉమ్మడి పౌరస్మృతి బిల్లుకు ఉత్తరాఖండ్ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును ఆమోదించిన తొలి రాష్ట్రంగా నిలిచింది. భవిష్యత్‌లో ఇతర భాజపా పాలిత రాష్ట్రాలు సైతం ఈతరహా బిల్లులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ బిల్లును తాము కూడా తీసుకొస్తామని రాజస్థాన్ ఇప్పటికే ప్రకటించింది. ఉమ్మడి పౌరస్మృతి బిల్లు ఆమోదం కోసం ఉత్తరాఖండ్ అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశమైంది. మంగళవారం ఈ బిల్లును సీఎం పుష్కర్‌సింగ్ ధామీ సభలో ప్రవేశపెట్టారు. వివాహం, విడాకులు, భూమి, ఆస్తి, వారసత్వానికి సంబంధించిన వాటితోపాటు సహ జీవనానికి రిజిస్ట్రేషన్ వంటి అంశాలను ఇందులో పొందుపరిచారు. గిరిజనులను ఈ బిల్లు నుంచి మినహాయించారు. బిల్లును సెలక్ట్ కమిటీకి పంపించాలని విపక్షాలు సూచించినా.. అధికార పార్టీ మాత్రం తన పంతం నెగ్గించుకుంది. ఒకసారి గవర్నర్ ఆమోదం పొందితే అది చట్టంగా మారనుంది. దీంతో స్వాతంత్ర్యం తర్వాత ఉమ్మడి పౌరస్మృతిని అమలుచేయనున్న తొలి రాష్ట్రంగా ఉత్తరాఖండ్ నిలవనుంది. పోర్చుగీస్ పాలనలో ఉన్నప్పటినుంచి గోవాలో ఉమ్మడి పౌర స్మృతి అమల్లో ఉంది. బిల్లు ఆమోదం పొందిన అనంతరం సీఎం పుష్కర్‌సింగ్ ధామీ మీడియాతో మాట్లాడారు. ఉత్తరాఖండ్ చరిత్రలో ఇదో మరిచిపోలేని రోజని చెప్పారు. యూసీసీ అమలుకు దేశ వ్యాప్తంగా ఎప్పటినుంచో డిమాండ్లు ఉన్నాయని, అలాంటి ఈ బిల్లును తొలుత ఉత్తరాఖండ్ తీసుకొచ్చిందన్నారు. దీనికి సహకరించిన ఎమ్మెల్యేలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ బిల్లు ఏ ఒక్కరికీ వ్యతిరేకంగా తీసుకొచ్చింది కాదన్నారు. దీనివల్ల ముఖ్యంగా మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. వివాహం, విడాకులు వంటి విషయాల్లో మహిళలపై ఉన్న వివక్షను ఈ బిల్లు తొలగిస్తుందని పేర్కొన్నారు.

## కేజ్రీవాల్‌కు కోర్టు సమన్లు


**న్యూఢిల్లీ:** ఎక్సైజ్ పాలసీ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. మనీలాండరింగ్ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఐదుసార్లు తమ సమన్లను బేఖాతారు చేశారంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చేసిన ఫిర్యాదుపై ఢిల్లీ రౌస్‌ఎవెన్యూ కోర్టు బుధవారంనాడు ఆదేశాలిచ్చింది. ఫిబ్రవరి 17న హాజరు కావాలంటూ కేజ్రీవాల్‌కు సమన్లు జారీ చేసింది. ఢిల్లీ కోర్టు ఆదేశాలపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పందించింది. కోర్టు ఆదేశాలను అధ్యయనం చేస్తున్నామని, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపింది. చట్టవిరుద్ధంగా ఈడీ ఇచ్చిన ఆదేశాలను కోర్టుకు వివరిస్తామని తెలిపింది. కాగా, అరవింద్ కేజ్రీవాల్ ఇంతవరకూ ఐదుసార్లు ఈడీ సమన్లు ఇచ్చినా గైర్హాజరయ్యారు. 2023 నవంబర్ 2, 2023 డిసెంబర్ 22, 2024 జనవరి 3, జనవరి 18, ఫిబ్రవరి 2 తేదీల్లో ఈడీ ఈ సమన్లు ఇచ్చింది. కేజ్రీవాల్ గైర్హాజరుపై రౌస్ ఎవెన్యూ కోర్టుకు ఈడీ ఫిర్యాదు చేయడంతో అడిషనల్ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ దివ్య మల్హోత్రా ఆ ఫిర్యాదును పరిగణనలోకి తీసుకుని కేజ్రీవాల్‌కు తాజా సమన్లు పంపారు. రౌస్ అవెన్యూ కోర్టు తాజా ఆదేశాల నేపథ్యంలో కేజ్రీవాల్ ముందు రెండు ఆప్షన్లు ఉన్నట్లు చెబుతున్నారు. కోర్టు ఆదేశాలను సవాల్ చేయడం కానీ, వ్యక్తిగత హాజరు నుంచి కోర్టును మినహాయింపు కోరడం కానీ చేయాల్సి ఉంటుందని అంటున్నారు.



## డికే శివకుమార్‌పై కేసు పెట్టండి
## పోలీసులకు ప్రత్యేక కోర్టు ఆదేశం



**బెంగళూర్:** కర్నాటక ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డికె శివకుమార్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఇక్కడి ప్రత్యేక కోర్టు బెంగళూరు పోలీసులను ఆదేశించింది. ఆయనతోటు కాంగ్రెస్ పార్టీ ఐటీ సెల్ అధ్యక్షుడు బీఆర్ నాయుడుపైన కూడా కేసు పెట్టాలని ఆదేశించింది. కరసేవక్ శ్రీకాంత్ పూజారి అరెస్ట్‌కు వ్యతిరేకంగా బీజెపి కార్యకర్తలు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆ ప్రదర్శనలో చేపట్టిన ప్లకార్డులపై నేను కరసేవకుడ్నే నన్ను అరెస్ట్ చేయండి అంటూ స్లోగన్స్ రాశారు. అయితే ఆ స్లోగన్స్‌ను తాము కొన్ని తప్పులకు పాల్పడ్డామని, తమను అరెస్ట్ చేయలంటూ మార్ఫింగ్ చేసి కాంగ్రెస్ ఐటీ సెల్ తిరిగి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అదే పోస్టును డీకే శికుమార్ సోషల్ మీడియా హ్యాండిల్స్ నుండి కూడా విడుదల చేశారు. దీంతో బిజెపి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ యోగేంద్ర ఈ మార్ఫిగ్‌పై ఎమ్మెల్యే, ఎంపీల ప్రత్యేక కోర్టుకు ఫిర్యాదు చేశారు. దీంతో శివకుమార్‌పైన సిఆర్‌పిసి 156(3) సెక్షన్ కింద కేసు నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది.


సైకో పోవాలి
సైకిల్ రావాలి
iTDP
6093
వ్యూహం ట్రైలర్ బాగుందా?
యాత్ర 2 ట్రైలర్ బాగుందా?
రాజధాని ఫైల్స్
ట్రైలర్ బాగుంది
PUBLIC TALK